తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
26 మార్చి 2026
పేజీలు : 8



## ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ గరిమా అగ్రవాల్



**ఎల్లారెడ్డిపేట, మార్చి 25, (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో హౌసింగ్ మోడల్ హౌస్‌ను కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులతో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల కింద ఎంపిక చేసిన పైలెట్ గుండారం గ్రామానికి చెందిన సిద్దాల అఖిల, కంకణాల శ్రీలత, ఇందిరాల మమత, లకావత్ సునీత ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు, ప్రజాప్రతి నిధులతో కలిసి పండుగ వాతావరణంలో ప్రారంభించారు. గృహ ప్రవేశం చేసి లబ్దిదారుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఫిల్లర్ రూఫింగ్‌తో ఖర్చు ఆదా ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మర్చి 6 నుంచి జూన్ 12వ తేది వరకు వివిధ శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. 10 శాఖల ఆధ్వర్యంలో నిర్మించిన మోడల్ హౌస్‌లో ఉష్ణోగ్రత కొన్ని డిగ్రీలు తగ్గించేందుకు ఫిల్లర్ రూఫింగ్ విధానంలో పూర్తి చేయడాన్ని చూసి అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నాలుగు విడతల్లో ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం మంజూరు చేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం సూచించిన ధరలోనే ఇండ్లను నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని లబ్దిదారులకు అన్ని రకాల సామగ్రి, పనివారు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటిదాకా 777 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యాయని కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ సబేరా బేగం, హౌసింగ్ పిడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, తహశీల్దార్ సుజాత, ఎంపిడిఓ సత్తయ్య, ఎంపిఓ రాజులు పాల్గొన్నారు.



## సమన్వయంతో డ్రగ్స్ నియంత్రించాలి

### మానసిక సమస్యలు ఉన్న వారికి 14416 ద్వారా టెలీ మానస్

### 24X7 అందుబాటులో కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, మార్చి 25 (జనంసాక్షి);** అన్ని శాఖల అధికారులు సమన్వయంతోడ్రగ్స్ ను నియంత్రించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై బుధవారం కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే

మిగతా 7లో

## దివ్యాంగులు భవిత కేంద్రం సేవలు వినియోగించుకోవాలి:జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్



**ఎల్లారెడ్డిపేట, మార్చి 25, (జనంసాక్షి) :** దివ్యాంగ విద్యార్థులు భవిత కేంద్రం సేవలు వినియోగించుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో భవిత కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. భవిత కేంద్రం పరిధిలో మొత్తం ఎందరు దివ్యాంగులు ఉన్నారు, ఏ ఏ సేవలు వారికి అందిస్తారో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ మండల కేంద్రంలో భవిత కేంద్రం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. దీని సేవలను దివ్యాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి బుధవారం, గురువారం ఐఈఆర్పీ, ఫిజియోథెరపిస్ట్ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. అనంతరం మండల సమాఖ్య భవనాన్ని పరిశీలించి, ఎందరు సభ్యులు ఉన్నారని స్వయం ఉపాధి, సంఘాల ఆర్థిక కార్యకలాపాలపైన ఆరా తీశారు. అక్కడి నుంచి జూనియర్ కళాశాల మైదానంలో పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ సబేరా బేగం, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, తహశీల్దార్ సుజాత, ఎంపిడిఓ సత్తయ్య, ఎంఈవో కృష్ణహరిలు పాల్గొన్నారు.

### పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత

## కాంగ్రెస్ ప్రభుత్వానిదే

- డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని మోసం చేసిన చరిత్ర బీఆర్ఎస్ ది
- ట్రాక్టర్లు ఉన్నవారికి బిల్లుల చెల్లింపులో మినహాయింపు ఇవ్వాలి
- అసెంబ్లీలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్,మార్చి 25(జనంసాక్షి) :** ఉపాధి కోసం ట్రాక్టర్లు వినియోగిస్తున్న కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లించేందుకు మినహాయింపు ఇవ్వాలని

వార్తా లోపలి పేజీలో

## సమృద్ధిగా పేట్రోల్ ,డిజిల్ స్టాక్

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- భయంతో అనవసరపు కొనుగోలు చేయవద్దు



**పెద్దపల్లి,మార్చి 25(జనంసాక్షి) :** జిల్లాలో సమృద్ధిగా పేట్రోల్ ,డిజిల్ స్టాక్ ఉందని, ప్రజలు అనవసర భయాందోళనకు గురి కావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో కోరారు.పెట్రోల్, డిజిల్ స్టాక్ పట్ల కొంతమంది అనవసరపు ప్రచారాలు చేయడం వల్ల ప్రజలలో కొంత భయాందోళన ఉందని, మన జిల్లా పరిధిలో పెట్రోల్ డీజిల్ కు ఎటువంటి కొరత లేదని, ప్రతి పెట్రోల్ బంకు దగ్గర అవసరమైన మేర స్టాక్ అందుబాటులో ఉందని అన్నారు.జిల్లాలో ఉన్న పెట్రోల్ డీజిల్ స్టాక్ పై ఎప్పటికప్పుడు సంబంధిత ఐఓసిఎల్, బిపిసిఎల్ , హెచ్ పి సిఎల్ ఏజెన్సీ లతో సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు భయాందోళనతో అధికంగా పెట్రోల్ , డీజిల్ కొనుగోలు చేయడం వల్ల పెట్రోల్ బంకుల వద్ద స్టాకు త్వరగా ముగుస్తుందని కలెక్టర్ తెలిపారు.పెట్రోల్ బంకుల దగ్గర అవసరమైన మేర పెట్రోల్ డీజిల్ ఎప్పటికప్పుడు రీ ఫిల్ చేసేందుకు చర్యలు చేపట్టామని, జిల్లాకు సరఫరా రెగ్యులర్ గా జరుగుతుందని, మన రామగుండం లో ఉన్న ఐఓసిఎల్, హెచ్.పి.సి.ఎల్ డిపోల నుంచి పెట్రోల్ బంక్ లకు ఎప్పటికప్పుడు రీఫిల్ చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలు ఎవరు అనవసరపు భయాందోళనలకు గురికావద్దని, జిల్లాలు సమృద్ధిగా పెట్రోల్ డీజిల్ స్టాక్ ఉందని కలెక్టర్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

## కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘం అధ్యక్షులుగా శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా లక్ష్మణరావు ఏకగ్రీవ ఎన్నిక



కరీంనగర్ బ్యూరో, మార్చి 25 (జనంసాక్షి): టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ఎం.ఏ. ముజీబ్ ఆదేశానుసారం కరీంనగర్ జిల్లాలో టీఎన్జీవోల సంఘం ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారిగా టీఎన్జీవోల కేంద్ర సంఘం మాజీ ఉపాధ్యక్షులు సుద్దాల రాజయ్య గౌడ్ ని నియమించడం జరిగింది. అనంతరం సుద్దాల రాజయ్య గౌడ్ ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వర్తించినట్టుగా జిల్లా ఎన్నికల పరిశీలకులుగా ఉన్న రాష్ట్ర కార్య దర్శి రాగి శ్రీనివాస్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి, జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, స్టాండింగ్ కమిటీ ప్రతిపాదిత నామినేటెడ్ పదవులను మొత్తం ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా సంగేం లక్ష్మణరావు, అసోసియేట్ అధ్యక్షులుగా ఒంటెల రవీందర్ రెడ్డి, కోశాధికారిగా ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా గంగారపు రమేష్ గౌడ్, ఇరుమల్ల శారద, గోవిందపతి శ్రీనివాస్, సబితా రెడ్డి, ముద్దసాని సునీత, పి.శంకర్, వి.ప్రసాద్, ఎన్.అనిల్ కుమార్, పెట్టేం శ్రీనివాస్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘం ఎన్నికలు సజావుగా, ఏకగ్రీవంగా నిర్వహించబడినందుకు సంఘం నాయకత్వం ఆనందం వ్యక్తం చేస్తుందని, సంఘ ప్రతిష్టను నిలబెట్టి, సభ్యుల సంక్షేమం కోసం జిల్లా కార్యవర్గం కట్టుబడి పనిచేస్తుదని తెలిపారు. ఎన్నికల అధికారి రాజయ్య గౌడ్ కు, రాష్ట్ర కార్యదర్శి రాగి శ్రీనివాస్ కు, తాలూకా అధ్యక్ష కార్యదర్శులకు, జిల్లా కార్యవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల కేంద్ర సంఘం నాయకులు మాజీ కార్యదర్శి ఎంఏ హమీద్, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, హరికృష్ణ,పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంతరావు, కోట రామస్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సుద్దాల దేవాయను సన్మానించిన సర్పంచ్ మాశెట్టి లక్ష్మణ్



ముస్తాబాద్ మార్చి 25 (జనం సాక్షి)ముస్తాబాద్ మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో బీసీ సాధికారిక గ్రామ శాఖను ఏర్పాటు చేసుకోవడం జరిగింది బీసీ సాధికారిక సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుద్దాల దేవయ్య గారి ఆధ్వర్యంలో చిప్పలపల్లి సర్పంచ్ మా శెట్టి లక్ష్మణ్ అధ్యక్షతన అన్ని బీసీ కులాల పెద్దమనుషుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా వీరవేని అమర్ ఉపాధ్యక్షులుగా మద్దికుంట రవి, మేకల ఎల్లం కార్యదర్శిగా గాడిచెర్ల కిషన్, ప్రచార కార్యదర్శిగా చిలువేరు శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిగా కొడిమ్యాల సతీష్, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల దేవేందర్ కోశాధికారిగా జెల్ల బాలనర్సు, ఇన్చార్జిగా సుద్దాల ప్రవీణ్, కార్యవర్గ సభ్యులుగా అన్ని కులాల పెద్ద మనుషులను తీసుకోవడం జరిగింది రానున్నటువంటి రోజుల్లో 42 శాతం బీసీలకు వచ్చే వాటాను సాధించేదాకా ఇప్పుడున్నటువంటి కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చినటువంటి హామీని నిలబెట్టుకోకపోతే ఈ ప్రభుత్వం మీద తిరగబడటం బీసీలంతా ఏకమై దండయాత్ర చేస్తాం ప్రభుత్వం మెడల్ వంచి 42% రిజర్వేశాన్ని సాధిస్తామని చెప్పేసి సంయుక్తంగా అందరు కలిసి కట్టుగా పోరాటం చేస్తామని చెప్పడం జరిగింది

## గ్రామపంచాయతీ సిబ్బందికి పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం



రామగిరి జనం సాక్షి గ్రామపంచాయతీ సిబ్బందికి భద్రత కల్పించేందుకు ముఖ్యమైన చర్యగా పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు తెలిపారు.రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బందికి పోస్టల్ ఇన్సూరెన్స్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 నుండి 65 సంవత్సరాల మధ్య వయస్సు గల వారికి మాత్రమే ఈ ఇన్సూరెన్స్ సౌకర్యం వర్తిస్తుందని పేర్కొన్నారు.తక్కువ ప్రీమియంతో అధిక బీమా రక్షణ అందించే ఈ పథకం కింద రూ.549 ప్రీమియంతో రూ.10 లక్షలు, రూ.749 ప్రీమియంతో రూ.15 లక్షల ప్రమాద బీమా సౌకర్యం లభిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమ, గ్రామపంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్‌తో పాటు మొత్తం ఎనిమిది మంది సిబ్బంది ఈ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని పొందారు.పెద్దపల్లి మేనేజర్ టి. రాజేష్ ఆధ్వర్యంలో ఐపీపీబీ ప్రతినిధి పి. శ్రీకాంత్, ఐబీసీ ఎస్. శ్రీనివాస్‌లు సిబ్బందికి ఇన్సూరెన్స్ నమోదు ప్రక్రియను పూర్తి చేశారు.కార్యక్రమంలో కారోబార్ కొండపర్తి శ్రీనివాస్‌తో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వంటగ్యాస్ బుకింగ్ గడువు మళ్లీ పెంపు



ముస్తాబాద్ మార్చి 25 (జనం సాక్షి)దేశవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల కొరత ఉన్న సంగతి తెలిసిందే. ఈ సిలిండర్ల కొరత కారణంగా దేశ వ్యాప్తంగా ఉన్న హోటల్స్, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లన్నీ మూత పడిపోయాయి.యుద్ధం నేపథ్యంలో ఈ పరిస్థితి నెలకొంది. అయితే ఇప్పటికే సిలిండర్ల కొరత ఉన్న నేపథ్యంలో వంట గ్యాస్ బుకింగ్ రూల్స్ ను ఆయిల్ కంపెనీలు మరింత కఠిన తరం చేశాయి. డబుల్ సిలిండర్ ఉన్నవాళ్లు 35 రోజుల తర్వాతే రీఫిల్ బుక్ చేసుకోవాలని స్పష్టం చేశాయి.అదే సమయంలో సింగిల్ సిలిండర్ ఉన్నవాళ్లు 25 రోజుల తర్వాత బుక్ చేసుకోవాలని సూచనలు చేశాయి ఆయిల్ కంపెనీలు. ఇక అటు ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద ఉన్న వినియోగదారులు మాత్రం ప్రతి 45 రోజులకు ఒక సిలిండర్ బుక్ చేసుకోవాలి. పట్టణ, గ్రామీణ ప్రాంత వాసులకు కూడా ఈ రూల్ వర్తిస్తుంది. రూల్స్ కు అనుకూలంగా బుకింగ్ చేసుకోకుండా, అంతకంటే ముందుగా గ్యాస్ బుకింగ్ చేస్తే సిస్టం ఆటోమెటిక్ గా బ్లాక్ చేస్తుందని ఆయిల్ కంపెనీలు స్పష్టం చేస్తున్నాయి.

## స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

### విద్యార్థి నాయకులు; కంచర్ల రవి గౌడ్



సిరిసిల్ల టౌన్ మార్చి 25 (జనం సాక్షి)విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే రాష్ట్రప్రభుత్వంవిడుదల చేయాలని కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక చేనేత చౌక్ లో బి.ఆర్. ఎస్.వి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ. 850 కోట్లకు పైగా ఉన్నప్పటికీ విడుదల చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.విద్యార్థుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో రానున్న రోజుల్లో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలను ప్రజల్లోకి వెళ్లనీయకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.కె అఫ్ రోజ్, సాయి తేజ, ఎండి అజ్జు, చరణ్, వినయ్, నిఖిల్, శశాంక్, అఖిల్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల కాలపరిమితి ముగిసింది

- అన్ని కార్మిక సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలి
- బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్



గోదావరిఖని, జనంసాక్షి :సింగరేణి సంస్థ పరిరక్షణకు ,కార్మికుల హక్కుల సంరక్షణకు కార్మికులు ఉద్యమించాలని బి.ఎం.ఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. మంగళవారం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ యూనియన్ కార్యక్రమాలకు ఆకర్షితులైన రేగుల తిరుపతి జనరల్ అసిస్టెంట్, లంక అనుదీప్ కందువాలతో ఆహ్వానం పలికిన బిఎంఎస్ శ్రేణులు చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కేంద్ర కార్యాలయం గోదావరిఖని ముఖ్య కార్యకర్తల సమావేశం ముఖ్య అతిథిగా యాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ తేది 27.12.2025 వరకు గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల కాలపరిమితి ముగిసిందని సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు పూర్తిస్థాయిలో వైఫల్యం చెందాయని ఆరోపించినారు, ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా సింగరేణి యాజమాన్యానికి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ కార్మికుల హక్కులను,పరిశ్రమ ప్రగతికి ఆటంకం కలిగించారని ప్రభుత్వ యాజమాన్య ద్వంద వైఖరికి పూర్తిస్థాయిలో హక్కులను తాకట్టు పెట్టి నిధుల,దుర్వినియోగం వత్తాసు పలికిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల వైఖరిని సింగరేణి కార్మికులు గమనించాలని కోరినారు. జాతీయ సంపదను భూగర్భం నుండి తీయుటకు ఎదుర్కోవలసిన సవాళ్లను,సమస్యలను పట్టించుకోకుండా పైరవీలకే ప్రాధాన్యత కల్పించిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు సమస్యలు అనేకం పరిశ్రమ పరిరక్షణ, కార్మిక హక్కుల సంరక్షణ ప్రగతి వైపు నడిపించడానికి అన్ని కమిటీలలో మైన్స్, సేఫ్టీ, రిపోర్ట్ మెంటల్, క్యాంటీన్, టెంపుల్, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, స్ట్రక్చరల్, కల్చరల్ కమిటీ, స్పోర్ట్స్ కమిటీ, క్లబ్ కమిటీలలో అన్ని సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేసినారు.కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న మాదాస్ రవీందర్, కేంద్ర కార్యదర్శి, సాయవేణి సతీష్ ఏరియా, కార్యదర్శి,జనగామ తిరుపతి ఆర్గనైజింగ్ సెక్రెటరీ,పిట్ కార్యదర్శులు పల్లె శ్రీనివాస్,తాట్ల లక్ష్మయ్య, తుమ్మ గట్టయ్య, మేడ అజయ్ కుమార్, ఆకుల కోటేష్, వేల్పుల లక్ష్మణ్, మహిళా ప్రతినిధులు ఈర్ల కనక లక్ష్మి, పెండ్యాల లక్ష్మి, చిలుముల రాజేశ్వరి, ఎండి నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

### చలవ పందిర్లు వాహనాల
## పార్కింగ్ కేనా



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 25 (జనంసాక్షి).ఈనెల 27న జరగనున్న శ్రీ సీతారా మచ ంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిలకిం చేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారనే అంచనాతో రాజన్న ఆలయ గుడి చెరువు పార్కింగ్ స్థలంలో చలవ పందిర్లు వేశారు.కానీ భక్తుల విడిది కోసం ఏర్పాటు చేసిన చలవ పందిర్లలో వాహానాలను పార్కింగ్ చేస్తున్న ఆలయ అధికారులు పట్టించుకోవడం లేదని భక్తులు విమర్శిస్తున్నారు.

## రుద్రంగి ప్రభుత్వ పాఠశాల వద్ద ధర్నా



రుద్రంగి మార్చి 25 (జనం సాక్షి)రుద్రంగి ప్రభుత్వ పాఠశాల ఉపా ధ్యాయులు ఆ పాఠశాలకు చెందిన అం జన్న స్వామి మాల ధరించిన విద్యార్థులను ఉపాధ్యా యులు కొట్ట డంతో పాటు స్కూల్ కు రావద్దని, పంచె కాకుండా ప్యాంటు ధరించి పాఠశాలకు రావాలని, బొట్టు పెట్టుకో వద్దని విద్యార్థులకు చెప్ప డంతో వివా దానికి దారి తీసింది. ఈ విషయం విద్యార్థుల ద్వారా తెలుసుకున్న అంజన్న స్వాములు, బీజేపీ నాయకులు, హిందువులు, భజరంగ్ దళ్ సభ్యులు, చేరుకున్నారు. ఈ మేరకు ఉపాధ్యాయుల తీరుకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. పోలీసుల జోక్యంతో ఉపాధ్యాయులు వారికి సారీ చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

## ఆర్జీ-ఓసీ-3లో రికార్డు స్థాయి ఓబీ ఉత్పత్తి

### జియం బండి వెంకటయ్య అభినందనలు

రామగిరి జనం సాక్షి :సింగరేణి సంస్థ రామగుండం-2 ఏరియాలో ఓసీపీ-3 ప్రాజెక్టు 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఓబి వెలికితీతలో సరికొత్త రికార్డు సృష్టించి ంది .మంగళవారం (24-03-2026) ఒక్కరోజులోనే 2,42,177 క్యూబిక్ మీటర్ల ఓబి వెలికితీసి కొత్త మైలురాయిని నమోదు చేసింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ప్రాజెక్టు అధికారులను, సూపర్వైజర్లను, కార్మికులను, యూనియన్ నాయకులను, అలాగే ఆర్జీ-2 ఏరియా ఉద్యోగులందరినీ అభినందించారు.ఇదే ఉత్సాహం, కట్టుదిట్టమైన భద్రతా చర్యలతో రానున్న రోజుల్లో మరింత ఉత్పత్తి సాధించాలని ఆకాంక్షించారు.ఈ విషయాన్ని ఏజీఎం (పర్సనల్) అరవింద రావు ఒక ప్రకటనలో వెల్లడించారు.

# ఆయిల్ పామ్ పంట విస్తరణకు చర్యలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**సుల్తానాబాద్,మార్చి 25(జనంసాక్షి) :** జిల్లాలో ఆయిల్ ఫామ్ పంట విస్తరణకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం బొంత కుంట పల్లి గ్రామంలో పర్యటించారు. బొంత కుంట పల్లి గ్రామంలోని ఆయిల్ ఫామ్ తోటలను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, బొంతకుంటపల్లి గ్రామంలో 30 ఎకరాలలో సాగు అవుతున్న ఆయిల్ పామ్, 4 ఎకరాలలో కోకో పంటలను పరిశీలించి క్రాప్ ఎప్పటి వరకు వస్తుందో ఆరా తీశారు. ఆయిల్ పామ్ తోటలో కోకో అంతర్ పంట సాగు చేసుకోవచ్చని తెలిపారు. సుల్తానాబాద్ మండలంలో 350 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని కలెక్టర్ తెలిపారు.రాబోయే జూన్ నెల నుంచి కొన్ని చోట్ల ఆయిల్ పామ్ పంట కోతలు ప్రారంభమవుతాయని అన్నారు. మండలంలో ఆయిల్ ఫామ్ సాగు మరింత విస్తరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ తోటలలో నరేగా క్రింద గడ్డి తొలగింపు చేర్చితే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని రైతులు కలెక్టర్ ను కోరారు.ఆయిల్ పామ్ పంట సంబంధించి అధికారులు కంపెనీ ప్రతినిధుల నుంచి ఎప్పటికప్పుడు సూచనలు అందుతున్నాయని రైతులు తెలిపారు. పంట పురోగతి పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులకు వచ్చే ఆదాయం గురించి విస్తృతంగా ప్రచారం చేసి మరింత వేగంగా పంట విస్తరణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి నిధులు ప్రభుత్వం రెగ్యులర్ గా విడుదల చేస్తుందని తెలిపారు. బొంతకుంటపల్లి గ్రామంలో ఆసరి రమ్య అనే లబ్ధిదారులు కడుతున్న ఇంటికి ఇప్పటివరకు ప్రభుత్వం 3,40,000 విడుదల చేసిందని, ఇంటి నిర్మాణం పనులు పూర్తిచేస్తే మిగిలిన డబ్బులు విడుదల అవుతాయని, 15 రోజుల వ్యవధిలో పెండింగ్ పనులు పూర్తి చేయాల్సి ఫైనల్ బిల్లు సబ్మిట్ చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, ఎం.పి.డి.ఓ దివ్య దర్శన్ రావు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 30న అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక



### ఎస్సీ ఎస్టీ మాల మాదిగ ఉప కులాలు హాజరై భాగస్వామ్యం కావాలి

**సుల్తానాబాద్,మార్చి 25(జనంసాక్షి) :** ఈ నెల 30న స్థానిక వైశ్య భవన్లో రానున్న ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సమావేశం ఏర్పాటు చేసినట్లు అంబేద్కర్ సంఘం నేతలు తెలిపారు. బుధవారం జరిగిన సమావేశంలో ఏప్రిల్ 14న జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ 135వ జయంతోత్సవంతోపాటు జగజీవన్ రామ్ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు నిర్ణయించారు. అందులో భాగంగానే ఈనెల 30న స్థానిక వైశ్య భవన్ లో ఎస్సీ ఎస్టీ మాల మాదిగ ఉపకులాలతోపాటు ముస్లింమైనార్టీ నాయకులు యువకులు అంబేద్కర్ అభిమానులు ప్రజాప్రతినిధులు రిటైర్డ్ ఎంప్లాయిస్, ఎంప్లాయిస్, పెద్ద సంఖ్యలో హాజరై మహనీయుల ఉత్సవ వేడుకలలో భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు. అదే రోజు మహనీయుల జయంతి ఉత్సవ కమిటీతోపాటు జయంతి కార్యక్రమాల విధానాలు చర్చించడం జరుగుతుందని, అందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో7,వ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్, 11వ వార్డు కౌన్సిలర్ కలువల శంకరమ్మ ఓదెలు, 8వ వార్డు కౌన్సిలర్ చింతల రాజు, అంబేద్కర్ సంఘం సీనియర్ నేతలు న్యాతరి ప్రభాకర్, సంకెనపల్లి లక్ష్మణ్, న్యాతరి శ్రీనివాస్, ఆరేపల్లి ఇలా రావు, చిలుక రాజేశం, మంథని రమేష్, ఆరేపల్లి రాహుల్, ఆరేపల్లి రాకేష్, ఆరేపల్లి రత్నం, తిప్పారపు దయాకర్, న్యాతరి శంకర్, చిలుముల ప్రదీప్, న్యాతరి దేవేందర్, అర్కకొండ నరసయ్య, రుద్రారపు కనుకయ్య, రుద్రారపు నరసయ్య, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం స్టోర్ (నిల్వ) చేసేందుకు గోదాములలో స్థలం సిద్ధం చేయాలి



### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,మార్చి 25(జనంసాక్షి) :** ధాన్యం స్టోర్(నిల్వ) చేసేందుకు గోదాములలో స్థలం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పెద్దపల్లి మండలంలో పర్యటించారు.పెద్దపల్లి మండలం లోని ప్రభుత్వ ఆయుర్వేద హోమియో యునాని వైద్య కళాశాల, రాఘవపూర్ లోని జిఎంఆర్ వేర్ హౌసింగ్ గోదాములను,శాంతి నగర్ లోని వేర్ హౌసింగ్ గోదాములను లిఅదనపు కలెక్టర్ వేణు తో కలిసి కలెక్టర్లి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాబోయే యాసంగి సీజన్ నందు ధాన్యం కొనుగోలు సమయంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తుగానే ఎస్.డబ్ల్యూ.ఎస్ పరిధిలో ఉన్న గోదాములలో ఖాళీ స్థలం ధాన్యం స్టోర్(నిల్వ) చేసుకునేందుకు సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. గోదాములలో ఉన్న బియ్యం త్వరగా లిఫ్ట్ చేసి ధాన్యం స్టోర్ చేసుకునేందుకు వీలుగా స్థలం కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు.ఆయుష్ ఆసుపత్రి నందు వస్తున్న రోగుల వివరాలు, అందుబాటులో ఉన్న మందులు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రికి అవసరమైన మందుల స్టాక్ ఎప్పటికప్పుడు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయూష్ ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి సి హెచ్ ఎస్. డా.శ్రీధర్,డా. మారుతి ,డి.సి.ఎస్.ఓ.శ్రీనాథ్, డి.ఎం. సివిల్ సప్లై శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న 3 ఫోన్లని సిఈఐ ఆర్,పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకి అప్పగించిన ఎస్సై చంద్ర కుమార్




**సుల్తానాబాద్,మార్చి 25(జనంసాక్షి) :** సుల్తానాబాద్ స్టేషన్ పరిధిలోని గర్రెపల్లి గ్రామానికి కి చెందిన దీకొండ తిరుపతి, సుద్దాల గ్రామానికి చెందిన కలువల నరేష్, బూపతిపూర్ గ్రామానికి చెందిన ఆత్రం ప్రకాశ్ అనే వ్యక్తులు ఫోన్లు పోగొట్టుకోవడం తో సుల్తానాబాద్ పోలీసు లకు ఫిర్యాదు,చేయగా పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్లని గుర్తించి బుధవారం సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ బాధితులకు ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ, ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా,దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సి ఈ ఐ ఆర్,పోర్టల్ లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశం ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని ఎస్సై చంద్రకుమార్ కోరారు. ఎవరికైనా మొబైల్ ఫోన్స్,అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలని ఎస్సై చంద్రకుమార్ సూచించారు.

## నాయబ్ తహసిల్దార్ శంకర్ ను ఘనంగా సన్మానించిన వార్డు కౌన్సిలర్ బాకంసాయి కిరణ్



**సుల్తానాబాద్,మార్చి 25(జనంసాక్షి) :** ఇటీ వల సుల్తానాబాద్ నూతన నాయబ్ తహసీల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన గర్రెపల్లి శంకరును బుధవారం తన ఛాంబర్ లో ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ మర్యాదపూర్వకంగా కలిసి బోకే ఇచ్చి అభినందనలు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట న్యాతరి శంకర్ ఉన్నారు.

# 5వ వార్డులో పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్




**సుల్తానాబాద్,మార్చి 25(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా బుధవారం, 5వ వార్డులో పారిశుధ్య ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు మున్సిపల్ ఛైర్మన్ బిరుదు రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది రోడ్లను శుభ్రపరచడం, చెత్తను తొలగించడం, డ్రైనేజీలను శుభ్రం చేయడం వంటి పారిశుధ్య పనులు నిర్వహించారు. ప్రజలు పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకునేలా సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, చింతల రాజు, తొర్రి కొండ ప్రభాకర్, కందునూరి సమతా కుమార్, సిద్ధ తిరుపతి, గా దాసు మంజుల రవీందర్,ఉట్ల వర ప్రదీప్, బాకం సాయికిరణ్,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పీడీఎస్ యు ఆధ్వర్యంలో నిరసన

### రేపటి కళాశాలల బంద్‌కు పిలుపు




**కరీంనగర్ టౌన్ మార్చ్ 25 ( జనం సాక్షి )**కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సి వి ఎం ఫార్మసీ కళాశాల ఎదుట పీడీఎస్ యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు వెంటనే విడుదల చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకానికి సంబంధించిన 218 కోట్ల పెండింగ్ బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని కోరారు.ఈ నేపథ్యంలో రేపు జరిగే కళాశాలల బంద్ను విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలు కలిసి విజయవంతం చేయాలని పీడీఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూతాటి రాణా ప్రతాప్ పిలుపునిచ్చారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



**ముత్తారం మార్చి 25(జనంసాక్షి)**తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో అడవిశ్రీరాంపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని సర్పంచ్ అన్నపూర్ణ ఉపేందర్ ధీమా వ్యక్తం చేశారు.ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.05లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను బుధవారం ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి మంత్రి ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో గ్రామంలోని ప్రతి వీధిలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి మౌలిక వసతులు మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ హరిత తిరుపతి, వార్డు సభ్యులు, స్వామి,మద్దేల దివాకర్, అంజి, కోటేష్,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, తోపాటు గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్ అందజేత



**ముత్తారం మార్చి 25(జనంసాక్షి)**ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పైనీర్ సీడ్స్ కంపని పివో దీరాజ్ ఆధ్వర్యంలో బుధవారం వాటర్ బాటిల్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ చిలువేరి జ్యోతి,మండల విద్యాధికారి హరిప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులకు వాటర్ బాటిళ్లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు అనారోగ్యలకు గురికావద్దనే ఉద్దేశ్యం తోపాటు ప్లాస్టిక్ నివారణ చేయాలనే సంకల్పంలో విద్యార్థుల వాటర్ బాటిల్ పంపిణి చేయడం సంతోషంగా ఉందని అన్నారు.పాఠశాలలోని ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్య ఉండాలని,విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని దానికోసం నిరంతరం కృషి చేయాలని,ఉత్తమ సమాజాన్ని నిర్మించాలంటే ఉపాధ్యాయులు విద్యార్థులకు వ్యక్తిత్వ నిర్మాణం సేవాభావం, నైతిక విలువలు నేర్పాలని మెరుగైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వివరించారు.విద్యార్థులు ప్లాస్టిక్ వలన జరిగే అనర్దాలను వివరిస్తూ పాఠశాలలో వాటర్ బెల్ పెట్టి ప్రతి రోజు ప్రతి విద్యార్థి కనీసం 4 లీటర్ల నీరు తాగి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని కోరారు. అదేవిధంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం (కోర్టెవా అగ్రిసైన్స్ )పైనీర్ కంపెనీ సంస్థ ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పైనీర్ సీడ్స్ కంపెనీ సూపర్వైజర్స్ గెల్లు ఓంప్రకాష్,ఫీల్డ్ అసిస్టెంట్ కోట రాజేశం,నాంపెల్లి శరత్,ఉపసర్పంచ్ రాకేష్ వార్డు సభ్యుడు దేవరాజ్ ఉపాధ్యాయురాలు శారద తోపాటు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులకు నియామక పత్రాలు

### కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఒక కీలక ముందడుగు

### బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



**బోధన్, మార్చి 25 ( జనంసాక్షి ) :** జిల్లా కాంగ్రెస్ కమిటీలో నూత నంగా నియమితులైన ప్ర తినిధులకు బుధవారం నిజామాబాద్ జిల్లా కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటేపల్లి నగేష్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, కమిటీలను నియమించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కీలక ముందడుగు అని స్పష్టం చేశారు. పదవులు పొందిన నాయకులు పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసి కాంగ్రెస్ సంక్షేమ పథకాలను గడపగడపకు చేరే విధంగా దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. ఈ మేరకు బోధన్ పట్టణ పార్టీ అధ్యక్షుడు పాషా భాయ్( జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు), అనంపల్లి ఎల్లం (ప్రధాన కార్యదర్శి), దొడ్ల రవీందర్ రెడ్డి (ప్రధాన కార్యదర్శి), అల్లే రమేష్ (పార్టీ అధికార ప్రతినిధి ), ఖాజాపూర్ అశోక్ జిల్లా పార్టీ కార్యదర్శి) నియామక పత్రాలను అందుకున్నారు.

# ఎస్ఐఆర్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

### ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి



**ఎడపల్లి, మార్చి 25 ( జనంసాక్షి ) :** ఏప్రిల్ ఒకటో తేదీ నుండి ప్రారంభించే సర్ ను పకడ్బందీగా నిర్వహించాలని ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి స్పష్టం చేశారు. ఎడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ఏర్పాటు చేసిన బిఎల్ఓ, గ్రామపంచాయతీ కార్యదర్శులకు, అధికారులకు సిబ్బందికి ఎస్ఐఆర్ పై శిక్షణ అవగాహన కల్పించారు. కార్యక్రమానికి తహసిల్దార్ దత్తాద్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికల శిక్షకులు నరేందర్ బి ఎల్ ఓలకు తహసిల్దార్ కార్యాలయ అధికారులకు సిబ్బందికి ఆయన పలు సలహాలు సూచనలు చేశారు. ఫామ్ సిక్స్, ఫామ్ సెవెన్, ఫామ్ 8 వీటిలో నమోదు చేయాల్సిన విషయాలను శిక్షకులు తెలిపారు. ముఖ్యంగా ఓటర్ నమోదులో ప్రతి ఒక్కరి పేరు తప్పనిసరిగా ఉండాలన్నారు. 18 సంవత్సరాలు పైబడిన యువతి యువకులు కొత్తగా దరఖాస్తు చేసుకొని అవకాశం ఉందన్నారు. సొంత ఊరి అయి ఉండి జీవనో పది కొరకు పక్క గ్రామాలకు కానీ రాష్ట్రాలకు కానీ దేశాలకు కానీ వెళితే తిరిగి వచ్చిన తర్వాత వారి పేర్లు ఓటర్ జాబితాలో ఉండకూడదు అన్నారు. అత్యవసరం అనుకుంటే మళ్లీ కొత్తగా ఓటర్ నమోదుకు చేసుకునే వీలు కల్పించాలన్నారు. ముఖ్యంగా భారతీయుడై భారత పౌరుడిగా ఉన్న వారి పేర్లను మాత్రం ఓటర్ లిస్టులో తప్పనిసరిగా ఉంచాలన్నారు. భారతీయ పౌరుడు ఇతర దేశాల అమ్మాయిని పెళ్లి చేసుకున్నట్లయితే ఆమె పేరు మన ఓటర్ జాబితాలో నమోదు చేసుకోకూడదన్నారు. ఓటర్ జాబితాలో పేర్లు, ఇంటి నంబర్లు తప్పులు ఉంటే వాటిని సరి చేయాల్సింది బిఎల్ఓ లేనని ఆయన అన్నారు. ఏదైనా అనుమానం వస్తే బీఎల్ఓ లు సంబంధిత తహసిల్దార్ని, ఎన్నికల పరిశీలికులు నరేందర్ ను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఒక వ్యక్తి ఓటు వేయాలనుకుంటే అతని ఓటు హక్కు భవిష్యత్తు వివో ల పైనే ఆధారపడి ఉంటుందన్నారు. అందుకు ఒకటికి రెండుసార్లు ఫార్మ్ నింపిన తర్వాత సంబంధిత కార్యాలయానికి నివేదించాలన్నారు. ఒక రోజుకు ఒక బి ఎల్ వోకు 10 సర్వే పత్రాలను మాత్రమే అందజేస్తామన్నారు. వాటిలో ఎలాంటి తప్పులు దొరలకుండా క్రమంగా నింపి ఫామ్స్ లను దరఖాస్తులను కార్యాలయానికి నివేదించాలన్నారు. ఇది మొదటి విడత శిక్షణ అవగాహన కార్యక్రమం మాత్రమే అన్నారు. మళ్లీ రెండవ విడత ఓటర్ నమోదు ప్రక్రియ పై బి ఎల్ ఓ లకు పంచాయతీ కార్యదర్శులకు రెవెన్యూ శాఖ అధికారులకు సిబ్బందికి పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ దత్తాద్రి తెలిపారు. ఎస్ ఐఆర్ ఫారాన్ని నింపడానికి బిఎల్వోలు ఇంటింటికి వెళ్లినప్పుడు ఇంటి యజమాని ఉన్నప్పుడే సమగ్ర నివేదికలను తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటి యజమాని లేని పక్షంలో ఆ ఇంటిని మరోసారి సందర్శించాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా క్రమంగా ఓటర్ నమోదు ప్రక్రియను చేపట్టాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జయప్రకాష్ నారాయణ, ఇంచార్జ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, సీనియర్ జూనియర్, అసిస్టెంట్లు రమేష్, రాజు, కంప్యూటర్ ఆపరేటర్ రఘునాథ్, జిపిఓలు, బి ఎల్ ఓ లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి సంత వేలం ఏ రూ 8.40 లక్షలు



**ఎడపల్లి, మార్చి 25 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలోని నయాబాది ప్రాంతంలో ప్రతి మంగళవారం జరిగే వారాంతపు సొంతకు బుధవారం వేలంపాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎడపల్లి గ్రామపంచాయతీలో ఉదయం 11 గంటలకు వేలంపాట కార్యక్రమం ప్రారంభమైంది. ఎడపల్లి బోధన్, నిజామాబాద్, నవీపేట, మండలాల నుండి తై బజార్ పట్టుకునే వ్యాపారస్తులు ఇందులో పాల్గొన్నారు. 25వేల రూపాయలు డిపాజిట్ పెట్టి వేలం పాటలో 9 మంది పాల్గొన్నారు. పోటాపోటీగా సాగిన తై బజార్ వేలం పాటలో చివరికి ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన మన్నూర్ మోహన్ అనే వ్యక్తి ఎనిమిది లక్షల 24 వేల రూపాయలకు ఎడపల్లి వారాంతపు సంతను దక్కించుకున్నారు. గత సంవత్సరం పట్టుకున్న వ్యాపారస్తుల ఈనెల 31 తై బజార్ కాలం పూర్తి అవుతుంది. ఏప్రిల్ ఫస్ట్ వారం నుండి కొత్తగా తై బజార్ వేలం దక్కించుకున్న వ్యక్తి మన్నూర్ మోహన్ సంత నిర్వహణ చూసుకోవాల్సి ఉంటుందని గ్రామపంచాయతీ కార్యదర్శి నాగరాజు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కందగట్ల రామ్ చందర్ మాట్లాడారు. ఎడపల్లి లో జరిగే ప్రతి మంగళవారం వారంత పు సంతకు చుట్టుపక్కల గ్రామాల నుండి అనేక మంది ప్రజలు వస్తుంటారు.సంతను వేలం పాటలో దక్కించుకున్న మన్నూరు మోహన్ కు గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దలు, యువకులు, వ్యాపారస్తులు అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కందగట్ల రామచందర్, ఉప సర్పంచ్ మాస్కూరి గంగాధర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజుగౌడ్, టిఎల్ఎఫ్ వ్యవస్థాపకులు దల్ల సురేష్ మహాజన్, గ్రామ పెద్దలు మల్లెపూల శ్రీనివాస్, జోగ్గరి మోహన్, పురం శేఖర్, గ్రామపంచాయతీ పాలక వర్గ సభ్యులు, సిబ్బంది, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల ప్రాణాలతో చెలగాటమా



**కరీంనగర్ టౌన్ మార్చి 25 ( జనం సాక్షి )** కరీంనగర్ మున్సిపల్ విద్యుత్ లైన్‌మెన్ ప్రమాదానికి గురై గాయపడిన శివకృష్ణను మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ప్రాణాలను పణంగా పెట్టి పనిచేస్తున్నప్పటికీ, వారికి సరైన భద్రతా పరికరాలు, ఇన్సూరెన్స్ సదుపాయాలు లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్మికులకు తక్షణమే నాణ్యమైన సేఫ్టీ కిట్లు, గ్లవ్స్, హెల్మెట్లు అందించడంతో పాటు, సమగ్ర ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ప్రమాదాలకు గురైన వారికి ఆర్థిక సహాయం అందించేందుకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని కోరారు.గాయపడిన శివకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, బాధిత కుటుంబానికి సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.

# కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై గొంతు విప్పిన మార్కపురి సూర్య



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం నగరపాలక సంస్థ మొదటి కౌన్సిల్ సమావేశం బుధవారం జరగగా సమావేశంలో సిపిఐ ఫ్లోర్ లీడర్, 41 డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య హాజరై ప్రజా సమ స్యలను కౌన్సిల్లో సిపిఐ, ప్రజల పక్షాన వినిపించడం జరిగింది. 41వ డివిజన్లో ఉన్న నాలా పూడికతీత సంబంధించి ప్రజా పాలనలో భాగంగా రానందున తొందరలోనే 41 డివిజన్ సందర్శనగ వచ్చి నాలా పూడికతీతకు శానిటేషన్ విభాగాన్ని ఆదేశించాలని అలాగే డివిజన్లో ఉన్న యూజీడీల మరమ్మత్తుల కోసం అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈరోజు వరకు కార్మికులకు జీతాలు ఇంకా పడలేదని ప్రశ్నించగా ఈరోజు కార్మికులకు జీతాలు వేయడం జరిగిందని మేయర్ సమాధానం చెప్పారు. వాస్తవానికి 100 కోట్ల రూపాయల ఫండ్స్ ఉన్నాయని, అభివృద్ధి పనులు జరుగుతున్న యని చెప్తున్న కనీసం కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో మనం ఉన్నామని, అభివృద్ధికి నిధులు ఉన్నప్పటికీ కార్మికులకు డిపాజిట్ చేయాల్సిన ట్రాన్సుర్ డ్యూటీ నిధులను అభివృద్ధికి మళ్ళించారని సూర్య దుయ్యబట్టారు. అలాగే పేద మధ్యతరగతి కుటుంబాలకు ఉపయోగపడే ఒక్క రూపాయి అంత్యక్రియలు ప్రారంభించాలని దాంట్లో డప్పు కూడా చేర్చాలని అలాగే వైకుంఠ రథాలు సాధ్యమైనంతవరకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. ఈ ఈ ఎస్ ఎల్ కింద పనిచేస్తున్న ఆరుగురు ఎలక్ట్రీషియన్లను ఈ సంవత్సరం కూడా కొనసాగించాలని మధ్యతరగతి చెందిన కుటుంబాలు ఒకేసారి ఉద్యోగం తీసివేస్తే ఇబ్బందులకు గురవుతారని ఇప్పటికే గత నాలుగు నెలలుగా జీతాలు లేకపోయినా వారు సేవలందిస్తున్నందున వారిని కొనసాగించడానికి చర్యలు తీసుకోవాలని కోరగా మేయర్ కమిషనర్ కి ఆ విషయమై చూడాలని ఆదేశించారు. కార్పొరేషన్ ప్రాంతంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని దీనిపైన సీరియస్ యాక్షన్ ప్లాన్ తీసుకోవాలని సూర్య కోరారు. గత పాలకవర్గానికి సంబంధించి వాహనాల గోల్మాల్ మనం చూసామని కనీసం ఈ పాలకవర్గమైన పాత వాహనాలకు సంబంధించి ఒక అంచనాల కమిటీని వేసి వాటికి కావాల్సిన రిపేర్లు ఏమేమి ఉన్నాయి ఎన్ని నిధులు అయితే ఆ వాహనాలన్నీ అందుబాటులోకి వస్తాయి అని ఒక రిపోర్ట్ తయారు చేసి ప్రతి వాహనాన్ని మున్సిపల్ కార్పొరేషన్ కి అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా గౌరవ మేయర్ గారు చర్యలు తీసుకోవాలని కోరగా వారు కచ్చితంగా దీనిపైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే 1998 2004 తర్వాత గోదావరిఖని ప్రాంతంలో ఇంటి పనులకు సంబంధించి రి అసెస్మెంట్ జరగలేదు నూతన ఆదాయ వనరులు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం కార్పొరేషన్కు ఎంతైనా ఉన్నదని కనుక కార్పొరేషన్ ప్రాంతాన్ని మరోసారి అసెస్మెంట్ చేసి ఇంటి పన్నులు సడలించడంతోపాటు మేకల మండి లాంటి వ్యాపార కేంద్రాలను మున్సిపల్ తై బజార్ కిందికి తీసుకురావడం ద్వారా ఆదాయ వనరులు పెరిగే అవకాశం ఉంటుందని గౌరవ మేయర్ కి సూచన చేశారు.

# కార్పొరేట్ల కోసమే వ్యవసాయరంగాన్నీ తాకట్టు పెడుతున్న కేంద్రం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 25 (జనం సాక్షి)**కార్పొరేట్ల మేలు కోసమే కార్మికుల, కూలీలను వంచిస్తున్న ప్రభుత్వంప్రముఖ ఆర్థిక వేత్త పాపారావు, సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేజీ రాంచందర్ ల తీవ్ర విమర్శ కార్పొరేట్ల కోసమే వ్యవసాయరంగాన్నీ కేంద్రం తాకట్టు పెడుతున్నదని, కార్పొరేట్ల మేలు కోసమే ప్రభుత్వం కార్మికుల, కూలీలను వంచిస్తున్నదని.ప్రముఖ ఆర్థిక వేత్త పాపారావు, సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కేజీ రాంచందర్ లు తీవ్రంగా విమర్శించారు .కామారెడ్డి పట్టణం లో రెండు రోజులు గా జరుగుతున్న అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఎఐపికెఎంఎస్ రాష్ట్ర ప్రథమ మహాసభ ల సందర్భంగా రెండవ రోజు 20 జిల్లా ల నుండి హాజరైన 300 మంది ప్రతినిధులతో జరిగిన సభ లో వారు మాట్లాడుతు: వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పెరిగితే పట్టణ కార్మికుల జీవన విధానం పెరుగుతుంది, దీని వల్ల కార్పొరేట్ల లాభాలు తగ్గుతాయి అని భావించే కార్పొరేట్ శక్తులు కనీస మద్దత్తు ధరను పెరగనీయకుండా కుట్రలు చేస్తున్నారు అన్నారు. దేశంలో హేక్టరులోపు భూమి కలిగిన రైతులు 69 శాతం ఉంది అని అన్నారు. అందులో భాగంగానే అనివార్యంగా రైతులు కూలీ చేసుకోవాల్సిన గత్యంతరం లేని పరిస్థితి ఉంది అన్నారు.ఉత్పత్తులకు, ప్రజల జీవన ప్రమాణలకు మధ్య వ్యాత్యాసం పెరిగి ప్రజలు అర్థాకలికీ గురైతున్నారు అన్నారు.పాలకులు వ్యవసా య కూలీ లను విస్మరించి ప్రవర్తిస్తున్నారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిస్సిగ్గుగా ఉపాధినీ విస్మరించడానికే ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడానికే పథకం పథకం పేరుతో పాటు, చట్టం స్థానంలో బిల్లుగా నామమాత్రంగా మార్చివేశారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తానేమీ తక్కువ కాదు అని వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీని విస్మరించారు అన్నారు. ఎన్నికల సమయం లో రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ను ఇప్పటికీ ఇవ్వడం లో మీనా వేశాలు లెక్కిస్తు పూర్తిగా అమలు చేయడం లో పూనుకోవడం లేదు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలా వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరాశీల పోరాటాలకు సిద్ధం కావాలి అని పిలుపు ను ఇచ్చారు.కార్యక్రమం లో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఎఐపికెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎం కృష్ణ, పి రామకృష్ణ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా కార్యదర్శి వి ప్రభాకర్, ఎఐయుకెఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి రాము, పివోడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి గోదావరి, పివైఎల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పెద్దింటి రామకృష్ణ, టియుసిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆర్ రమేష్, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ సురేష్, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఎఐపికెఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె గంగాధర్, నాయకులు ఇ రమేష్, బి కిశోర్, జి కిషన్, పి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం



**మల్యాల మార్చి 25 (జనం సాక్షి )**స్థానిక ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం ఆదేశాల మేరకు మద్దుట్ల,నూకపెల్లి గ్రామాలకు చెందిన భూస గంగరాజు,అవుసం పుష్పలత శ్రీనివాస్ లకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల ను బుధవారం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు.నూకపెల్లి సర్పంచ్ శ్రీనివాస్ దంపతులు ఎమ్మెల్యే కునుకగా లబ్ధిదారులకు నూతన వస్త్రాలు బహూకరించారు.లబ్ధిదారులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల సర్పంచు ఫోరమ్ అధ్యక్షుడు మిట్రీ శ్రీనివాస్,ఎంపీడీఓ స్వాతి,ఎంపీవో ఆమని,ఏఈ జ్యనేశ్వర్,హోసింగ్ ఏఈ లక్ష్మి ప్రసన్న,వెల్మ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ పోతని రవి,అరుణ్ రావు,చెట్ పెల్లి నరేష్,పొన్నాం శ్రీనివాస్ గౌడ్,భూమన్న మహిపాల్ రావు,శరత్,బండి రవి పాల్గొన్నారు.

# ఎస్సి సర్పంచ్ పై కుల వివక్ష చూపిస్తే ఊరుకోం ఖబర్దార్

## బిడ్డ దళిత సంఘాల నాయకులు సడిమెల ఎల్లం



**ముస్తాబాద్, మార్చి 25 (జనం సాక్షి )** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో ఎస్సీ రిజర్వేషన్ మహిళా రావడంతో భారీ మెజార్టీ తో గెలిచిన సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ గెలిచి నాలుగు నెలలు కూడా పూర్తి కాలేదు ఒక దళిత మహిళను అవమాన పరచడం సరైన పద్ధతి కాదు ఈ పద్ధతి మార్చుకోకపోతే తగిన గుణపాఠం చెప్తా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఎస్సి సర్పంచ్ లపై కుల వివక్ష చూపిస్తే ఊరుకోమని హెచ్చరించారు. పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ రాజ్యాంగబద్ధంగా ఎస్సి రిజర్వేషన్ ఆధారంగా గ్రామ ప్రజల సహకారంతో గెలిచారని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ కోల కృష్ణ అనే వ్యక్తి కొంత మంది వార్డ్ సభ్యులతో కలిసి ప్రజావాణి లో కలెక్టర్ కు సర్పంచ్ పై పిర్యాదు చేసిన వార్త చూశామని తెలిపారు. బుధవారం విచారణ చేపట్టేందుకు ఎంపీవో సమయం ఇవ్వడంతో మేము కూడా నిజానిజాలు తెలుసుకోవడం కోసం పోతుగల్ రావడం జరిగిందన్నారు. విచారణ అధికారి వచ్చి మధ్యాహ్నం వరకు ఎదురు చూసినా ఫిర్యాదు చేసిన వ్యక్తులు విచారణకు హాజరుకాలేదని తెలిపారు. గ్రామస్తులను విచారించి అసలు వాస్తవాలు తెలుసుకున్నామని పేర్కొన్నారు. ఉపసర్పంచ్ తానే ఒక సర్పంచ్ లా ఉహించుకుంటూ కమిషన్ల కోసం అధికారం చలాయిస్తున్నట్లు తెలుసుకున్నామన్నారు. ఈ విషయంపై సర్పంచ్ యాదమ్మ ఉపసర్పంచ్ ను మందలిస్తే ఒక మాదిగ సర్పంచ్ నన్ను మందలిస్తదా అని ఆమె పై కక్ష పెంచుకొని ఎలాగైనా సర్పంచ్ యాదమ్మ వారి భర్త శ్రీనివాస్ పరువు తీయాలని ఉద్దేశపూర్వకంగా కొంతమంది వార్డ్ సభ్యులను కూడగట్టుకొని లేనిపోనివి కల్పించి సర్పంచ్ భర్త పెత్తనం చేస్తున్నాడని ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా సరే ఎస్సిలను కుల వివక్షతో పరువు తీయాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు. పాలక వర్గం సమన్వయంతో పని చేసుకోవాలని సూచిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని హితోపలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్మెట రాజు, బీఎస్పీ నాయకులు రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు , దేవరాజు, రాజమల్లయ్య, శేఖర్,హరిబాబు, దనరాజ్,నరేష్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సలెన్స్ అచీవ్ మెంట్ ఇన్ స్పోర్ట్స్ నేషనల్ అవార్డుకి ఎంపికైన కరాటే మాస్టర్ మర్రిపెల్లి శ్రీనివాస్



**జగిత్యాల బ్యూరో మార్చి25 ( జనం సాక్షి )** పంజాబ్ రాష్ట్రం లోని అమృత్ సర్ లో యూత్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వివిధ రంగాల్లో సేవలందించిన వారికి నిర్వహించే ఎక్సలెన్స్ అచీవ్ మెంట్ అవార్డు కార్యక్రమంలో 2025 -26 స్పోర్ట్స్ అచీవ్ మెంట్ విభాగంలో కరాటేలో తెలంగాణ రాష్ట్రం లోని జగిత్యాల జిల్లా లో ఎంతో మంది విద్యార్థులను జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయి పోటీల్లో పథకాలు సాధించే విధంగా శిక్షణ ఇవ్వటమే కాకుండా రిఫరీ మరియు జడ్జి గా సేవలందిస్తున్న మర్రిపెల్లి శ్రీనివాస్ ని గుర్తించి ఎక్సలెన్స్ అచీవ్ మెంట్ ఇన్ స్పోర్ట్స్ నేషనల్ అవార్డు కి ఎంపిక చేయటం జరిగిందని అవార్డు కమిటీ కన్వీనర్ మరియు యూత్ ఌ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షులు అభిలాష్ కుమార్ తెలిపారు. ఈ అవార్డు ని ఈ నెల 29 వ తేదీన పంజాబ్ రాష్ట్రం లోని అమృత్ సర్ లో జరిగే కార్యక్రమంలో అందజేయనున్నట్లు వివరించారు.

# అభివృద్ధి పథంలో చందనపూర్

**రామగిరి, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం చందన పూర్ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా గ్రామ సర్పంచ్ కొండ మంజుల-శ్రీనివాస్ పాలకవర్గ సభ్యుల సహకారంతో ముందుకు సాగుతున్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశయాలకు అనుగుణంగా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజల మౌలిక సదుపాయాల కోసం నూతన గ్రామపంచాయతి నిర్మాణం, స్వాగత తోరణం, సీసీ రోడ్లు నిర్మాణం, తాగునీటి సౌకర్యం మెరుగుపరిచేందుకు ఆర్వో వాటర్ ప్లాంట్ పనులు, బస్టాండ్ నిర్మాణ పనులను సర్పంచ్ దగ్గర ఉండి చేపడుతూ ప్రజల మన్ననలు అందుకుంటున్నారు. దీంతో గ్రామ రూపురేఖలను మార్చడమే కాకుండా, ప్రజల జీవన ప్రమాణాలను మరింత మెరుగు పడనున్నాయి. ప్రజల అవసరాలను గుర్తించి, గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్న సర్పంచ్ కొండ మంజుల-శ్రీనివాస్ ,గ్రామ పాలకవర్గం చేస్తున్న అభివృద్ధి పనుల పట్ల గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు.



# సిసి రోడ్ల పనులు ప్రారంభం చేసిన సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి



**రామగిరి జనం సాక్షి :**కల్వచర్ల గ్రామంలో గ్రామాభివృద్ధి దిశగా మరో కీలక అడుగు పడింది. బుధవారం రోజు ఐదు లక్షల రూపాయల వ్యయంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంజిఎన్ఆర్ఇజిఎస్) నిధుల కింద చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి తమ పాలకవర్గం కట్టుబడి ఉందని తెలిపారు. మంచి రహదారులు గ్రామ అభివృద్ధికి కీలకమని, ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు కొయ్యడ పద్మ, రేండ్ల కుమారస్వామి, రోడ్డ విజయ్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కొమురయ్య తో పాటు రాపెల్లి సత్తయ్య, రేండ్ల మధుసూదన్, కొప్పుల రాజమౌళి, సైండ్లసత్య నారాయణ, బొంకూరి పోచం మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.గ్రామస్థులు ఈ అభివృద్ధి పనులకు హర్షం వ్యక్తం చేస్తూ, పనులు త్వరగా పూర్తవ్వాలని ఆకాంక్షించారు.

## దళిత బహుజన సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 25 (జనం సాక్షి)**బహుజన దళిత సంఘం ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఏర్పాటు చేసి ఈ సందర్భంగా సన్మానాలు చేసి మిఠాం ఖలు పంచుకున్నారు.కామారెడ్డి జిల్లా బహుజన దళిత సంఘము అధ్యక్షులు ఎర్ర శివరాజు మాట్లాడుతూ సంఘం అంటే ఒక సమూహం అని కలిసికట్టుగా ఉండి ఆ సంఘమును అభివృద్ధి చేసుకోవడమేనని ఆయన వివరించారు. సంఘ సభ్యులకు ఒక పని చేయాలంటే అందరూ సమిష్టి నిర్ణయాలు తీసుకొని సంఘ నియమ నిబంధనలకు లోబడి ఉండాలని పిలుపునిచ్చారు. పదిమందికి సహాయం చేసి పద్ధతిలో ఉండాలని ఒక పని చేస్తే జీవితంలో స్థిరాస్తిగా గుర్తుండిపోవాలని ప్రతి సంఘ సభ్యులకు ఈ విషయము తెలుపుతున్నాను అన్నారు. బుధవారం సంబరాలు చేసుకున్నంత మాత్రాన ప్రతి మూన్నెల ఒక్కసారి సంబరాలు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సబ్బాని స్వామి, బి సంతోష్, రమేష్, తలారి బాలరాజ్, దుర్గాప్రసాద్, సంఘ సభ్యులు ఐక్యంగా ఉండి విజయవంతం చేశారు.

# గోదావరిఖని హైకింగ్ బార్ అండ్ రెస్టారెంట్‌పై

## ఆహార భద్రతా అధికారుల తనిఖీలు

### ఫుడ్ ఇన్స్పెక్టర్ అరవింద్ రెడ్డి



**గోదావరిఖని, జనం సాక్షి:**గోదావరిఖనిలోని హైకింగ్ బార్ అండ్ రెస్టారెంట్‌లో ఆహార భద్రతా అధికారులు నిర్వహించామని ఫుడ్ ఇన్స్పెక్టర్ అరవింద్ రెడ్డి బుధవారం తెలిపారు.

గోదావరిఖనిలోని హైకింగ్ బార్ అండ్ రెస్టారెంట్‌లో తీవ్ర ఉల్లంఘనలు వెలుగులోకి వచ్చాయని, ఈ తనిఖీకి సంబంధించి ?అపరిశుభ్రత రెస్టారెంట్ వంటగది దాని పరిసరాలు అత్యంత అపరిశుభ్రంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.?పిండి పదార్థాలలో బొద్దింకలు ఉండటాన్ని గమనించిన అధికారులు 35 కిలోల గోధుమ పిండి, 10 కిలోల మైదా పిండిని అక్కడికక్కడే పారవేయించారు.?నిల్వ ఉంచిన మాంసం, గడువు ముగిసిన పెరుగు, తందూరి చికెన్, పచ్చి చికెన్ లివర్‌ను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశామని, కట్ చేసి బహిరంగంగా నిల్వ ఉంచిన సలాడ్లను నిబంధనలకు విరుద్ధంగా గుర్తించి పారవేశామని అన్నారు.

?ఆహార తయారీలో ఉపయోగిస్తున్న సింథటిక్ ఫుడ్ కలర్స్‌ను (ఆహార రంగులు) గుర్తించి వాటిని తొలగించమని, ?ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం (పిఎఫ్ ఎస్ఎస్ యాక్ట్, 2006), లైసెన్సింగ్ నిబంధనలు (2011) ఉల్లంఘించినందుకు గాను, రెస్టారెంట్ యజమానులపై అడ్జుడికేషన్ కేసు నమోదు చేయనున్నట్లు, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఫుడ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# సింగరేణిలో మెడికల్ బోర్డు..కారుణ్య నియామకాలు ఎత్తివేసే కుట్ర

### టిబిజీకెస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి




**గోదావరిఖని, జనంసాక్షి :**గతంలో గోల్డెన్ హ్యాండ్ షేక్ పేరు మీద 20 వేల మందిని డిస్మిస్ పేరిట తొలగించిన నాటి ప్రభుత్వాలు.. ప్రస్తుతం అదే పోకడ కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని టీబీజీకే అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు 13,000 మందికి ఉద్యోగాల్లో తీసుకున్నారని, దీనిలో అవకతవకలు జరగాయని పేర్కొనడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన నియామకాలు 1900 అని గత 2 సంవత్సరాల కాలంగా విజిలెన్స్ మరియు ఏసీబీ విచారణ జరుగుతుందని పేర్కొంటు ఉద్యోగుల పుణ్యలకు అనారోగ్యంతో ఉన్న ఉద్యోగుల పిల్లలకు మెడికల్ బోర్డుకు పిలవకుండా మెడికల్ బోర్డు నిలిపి వేసె ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం మరియు అధికారులు కలిసి చేస్తున్నారని వారు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మార్పు వస్తుందనీ, నెలకు మూడు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని కార్మికులను మభ్యపెట్టి కార్మికుల నెత్తిపై భస్మా హస్తం పెట్టారన్నారు. ఇప్పటికైనా కార్మికులందరూ అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు.2000 మంది కార్మికుల సింగరేణి వ్యాప్తంగా అనారోగ్యంతో గత 10 నెలల సర్వీస్ ఉన్నవారు గత సంవత్సర కాలంగా మెడికల్ బోర్డు కొరకు వేచి చూస్తున్నారని పేర్కొన్నారు.అసలు మెడికల్ బోర్డు నిర్వహిస్తారా నిర్వహించరా నిర్వహిస్తే ఏ రకంగా ఉంటుందో అని కూడా అర్థం కావట్లేదని రెగ్యులర్ మెడికల్ బోర్డు లేక అనేకమంది కార్మికులు దీర్ఘకాలిక రోగాలతో అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.ఏసిబి, విజిలెన్స్ పేరిట కాలయాపన చేస్తున్నారని, సింగరేణి కార్మిక వర్గమంతా ఆలోచించాలని పేర్కొన్నారు.సంస్థలో జరుగుతున్న అవినీతి అక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుంభకోణాల పైన సంస్థ నిధుల దుర్వినియోగం పైనసింగరేణి కార్మిక వర్గమంతా మేల్కొనాలని పోరాటాలకు సిద్ధం కావాలని సంస్థను పరిరక్షించుకోవాలని అందుకు తగిన పోరాటాలతో పాటు సింగరేణి భవన్ ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమానికి కార్మికులందరూ కూడా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో టీబీజీకేస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య,కోశాదికారి చెల్పూరి సతీష్.జాయింట్ సెక్రెటరీ పానుగంటి సత్తయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీలు పోలాడి శ్రీనివాసరావు, చల్లా రవీందర్ రెడ్డి ,పొగాకు రమేష్,బ్రాంచ్ పిట్ కమిటీ నాయకులుదూట శేషగిరి, వాసర్ల జోసెఫ్, జనగామ మల్లేష్, పల్లె సురేందర్, రొడ్డ సంపత్, పులిపాక శంకర్, అడ్డగట్ల గోపి, రహమాన్ , నూతి రాజ్ కుమార్, భాస్కర్, కిరణ్ , రవి కిరణ్ , తోట తిరుపతి, కిరణ్ , కలువల సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకం మనిషిని మూర్ఖంగా మారుస్తుంది

### ప్రజలందరూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి

### గుండ్రపల్లి గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్




**జమ్మికుంట, మార్చి 25 (జనం సాక్షి):** జమ్మికుంట మండలం లోని గంట్రపల్లి గ్రామంలో గత నెల రోజుల నుండి జరుగుతున్న సంఘటనలు (యాదృచ్ఛికంగా జరుగుతున్న మరణాలు)గ్రామంలో చేతబడి,బాణామతి జరుగుతుందని గ్రామానికి కీడు సోకిందని గ్రామ ప్రజలందరూ ఊరు విడిచి గ్రామ పొలిమేర లో ఉదయం నుండి రాత్రి వరకు ఉండడంతొ గ్రామంలో జరుగుతున్న సంఘటనల మీద జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం బుధవారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ,గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో గంట్రపల్లి గ్రామంలో చేతబడి,బాణామతి వంటి మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వరుణ,గ్రామ సర్పంచ్ తోట కవిత, లక్ష్మణ్ మాట్లాడుతూ చేతబడి బాణామతి వంటి మూఢనమ్మకాలను ప్రజలు ఎవరు నమ్మవద్దని అటువంటి వాటికి దూరంగా ఉండాలని ప్రజలు ఎవరైనా అనారోగ్యం బారిన పడితే మూఢనమ్మకాల జోలికి పోకుండా అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని వారు కోరారు. అలాగే మూఢనమ్మకం మనిషిని మూర్ఖంగా చేస్తుందని మనిషిని మనిషిలాగ ఉండనివ్వదని అందుకే ప్రజలందరూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని ప్రజలను చైతన్య పరచడం జరిగిందన్నారు. అనంతరం హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.తదుపరి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు చేసి చిన్న, చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్, వైద్యాధికారి డాక్టర్ వరుణ, డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యు కేటర్ అడిదెల మోహన్ రెడ్డి,హెల్త్ సూపర్ వైజర్ అరుణ,ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రాము, ఏఎన్ఎం మణెమ్మ, దీపిక ఆశా, కారోబార్ పురషోత్తం రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హిందూ ఉపాధ్యాయ సమితి తెలంగాణ రాష్ట్ర నియామకాలు



**కరీంనగర్ టౌన్ మార్చ్ 25 ( జనం సాక్షి )**హిందూ ఉపాధ్యాయ సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి పలు రాష్ట్ర మరియు జిల్లా స్థాయి బాధ్యులను నియమించినట్లు సంస్థ వ్యవస్థాపకుడు, జాతీయ అధ్యక్షుడు మహేష్ దేగల తెలిపారు.ఈ నియామకాలలోరాష్ట్ర అధ్యక్షుడు మంతెన కౌశిక్ కుమార్,ప్రధాన కార్యదర్శి సిహెచ్.అజయ్ కుమార్,రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి భానోత్ రమేష్ నాయక్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ధమ్మయ్య శ్రీకాంత్,రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఆర్. సాయి చేతన్అదేవిధంగా జిల్లా స్థాయిలో కూడా పలువురు బాధ్యులను నియమించినట్లు తెలిపారు.నియమితులైన వారు తమ తమ ప్రాంతాల్లో సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని, సమాజ సేవలో ముందుండాలని మహేష్ దేగల ఆకాంక్షించారు. తెలంగాణలో సంస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు.

# కార్మికుల హక్కుల సంరక్షణే ధ్యేయం

## -సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 25 (జనంసాక్షి):** సింగరేణి కార్మికుల హక్కుల సంరక్షణే ధ్యేయంగా పని చేస్తోందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి పేర్కోన్నారు. బుధవారం ఆర్జీ-2 ఏరియా వకీలుపల్లి గని ఆవరణలో జరిగిన గేట్ మీటింగులో ఆయన పాల్గొని మాట్లాడారు. అండర్‌గ్రౌండ్ (భూగర్భ), ఉపరితల ( సర్ఫేస్ ) గనుల్లో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ పెండింగ్‌లో ఉన్న సమస్యలపై గుర్తింపు సంఘం ఏఐటీయూసీ గత రెండున్నర సంవత్సరాలుగా కాలయాపన చేసిందన్నారు. కార్మికులను చైతన్యం చేయకుండా ఐక్య ఉద్యమాలు చేయాలని ఒంటరిగా బస్సు జాత చేస్తూ కార్మికులను మరల మబ్బి పెట్టే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఎవరు కార్మికులను విచ్చిన్నం చేయాలని ప్రయత్నించిన చేసినా కార్మికులంతా ఐక్యతగా ఉండి మన సింగరేణి సంస్థ మనుగడ-మన బాధ్యతయని, సింగరేణిని ప్రైవేటీకరణ కోరల నుండి రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టక తప్పదని సూచించారు. కార్మిక సంక్షేమం, కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు, క్వార్టర్ల ఆధునీకరణ, పని ప్రదేశాల్లో రక్షణ కల్పించడంలో యాజమాన్యం అలసత్వం వహించకూడదని డిమాండ్ చేశారు. ముఖ్యంగా బొగ్గు గని కార్మికుల పిల్లలకు మెడికల్ ఇన్వాలీడేషన్ పునరుద్ధించి ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచాలని, బినామీ పేర్లు, విజిలెన్స్ ఎంక్వయిరీ కేసులు పరిష్కరించాలని, పెర్క్‌పై ఇన్కమ్ టాక్స్ రియింబర్స్‌మెంట్ సొంత ఇల్లు సహకారం కోసం ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధంగా ఉన్నానని, కార్మికుల శ్రేయసుకు ఎంతటి పోరాటాలను చేయడానికి వెనుకాడమన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే కార్మికులందరూ ఐక్యమత్యంతో ఉన్నప్పుడే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాగలమని పేర్కొన్నారు. ఈ గేట్ మీటింగులో రాష్ట్ర కార్యదర్శి మెండే శ్రీనివాస్, బ్రాంచ్ కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్, నాయకులు భూమయ్య, సాంబారావు, సారంగం, నరసింహ రావు, శ్రావణ్ కుమార్, నడిగడ్డ తిరుపతి, మచ్చ రాజశేఖర్, రాకేష్, ప్రేమ్, క్రాంతి, రాకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో డ్రగ్స్ నియంత్రించాలి

## మానసిక సమస్యలు ఉన్న వారికి 14416 ద్వారా టెలీ మానస్

## 24X7 అందుబాటులో కలెక్టర్ గరిమ అగ్రవాల్

ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. 14416 ఆన్లైన్ ద్వారా 24×7(టెలీ మానస్) సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. మానసికంగా ఇబ్బంది పడే వారికి ఫోన్ ద్వారా కౌన్సెలింగ్ ఇస్తారని తెలిపారు. డ్రగ్స్, మాదకద్రవ్యాలతో కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ షాప్ లలో తనిఖీ చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించాలని, డీ అడిక్షన్ సెంటర్ లో చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. ఇట్టి సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీనివాసరావు, డీఎంహెచ్ఓ రజిత, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఐఈఓ శరత్ కుమార్, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, వ్యవసాయ, డ్రగ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 28న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

## జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్

**పెద్దపల్లి,మార్చి 25(జనంసాక్షి) :** మార్చి 28న శనివారం రోజున ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న గైనకాలజీ, ఆప్తామాలజిస్ట్, రేడియాలజీ, ఆర్తోపెడిషియన్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (ఎంబిబిఎస్) పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు మార్చి 28న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు 52,351 రూపాయల వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 8499061999,9492457809 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు



# ఓసీపీ-3 ప్రాజెక్టు రికార్డు స్థాయిలో ఓబీ వెలికితీత

## -ఏరియా జీఎం బండి వెంకటయ్య



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 25 (జనంసాక్షి):** సింగరేణి సంస్థ రామగుండం -2 ఏరియాలోని ఓసీపీ-3 ప్రాజెక్ట్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఓబి వెలికితీతలో సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ నెల 24న 2లక్షల 42వేల177 క్యూబిక్ మీటర్ల ఓబీని వెలికి తీసి రికార్డు సాధించిందన్నారు. అలాగే 22న 2లక్షల 37వేల 9వందల క్యూబిక్ మీటర్ల ఓబీని వెలికి తీసి సింగరేణిలోనే ఓసీపీ-3 ప్రాజెక్టు రికార్డు సాధించిందన్నారు. అత్యధిక ఓబీని ఉత్పత్తిని ఒకే రోజులో సమిష్టిగా సాధించిన ప్రాజెక్టు అధికారులను, సూపర్ వైజర్లను, కార్మీకులను, యూనియన్ నాయకులను జీఎం బండి వెంకటయ్య, ఏజీఎం (ప) పీ. అరవిందరావులు అభినందించారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజులలో రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని కోరారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత

**పెద్దపల్లి,మార్చి 25(జనంసాక్షి) :** పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కుంచాల సునీత కోరారు. బుధవారం తన ఛాంబర్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ భవానితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందుతాయని పేర్కొన్నారు. ఈ నెల 28న న్యాయస్థాన ప్రాంగణంలో లోక్‌అదాలత్ జరుగుతుందని తెలిపారు. రాజీ పద్ధతిలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, అన్నిరకాల సివిల్ కేసులు జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుని తమ సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు. రాజీ కుదిరితే, చెల్లించిన కోర్టు రుసుము, కోర్టు ఫీజు తిరిగి చెల్లిస్తామని పేర్కొన్నారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ కేసులు,రోడ్డు ప్రమాదాలు ఇతర కేసులపై సంబంధించిన కేసులను ఇరుపక్షాల సమ్మతితో రాజీతో పరిష్కారమయ్యే కేసులన్నింటినీ పరిష్కరిస్తామని తెలిపారు. రాజీ మార్గం రాజమార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. ప్రజలు తమ సమస్యలను జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

# ఏప్రిల్ 2న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

○ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - గ్రామాలలో 4 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహణ ○ ప్రతి మండలంలో కనీసం 100 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలి ○ పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి,మార్చి 25(జనంసాక్షి) :** ఏప్రిల్ 2న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాజీవ్ రహదారి పక్కన ఉన్న గ్రామాలలో 4 రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించి ప్లాస్టిక్, చెత్త ఎక్కడ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల లోని ఖాళీ స్థలాలలో, రోడ్ల పై ఎవరు చెత్త వేయకుండా చూడాలని అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో పెండింగ్ ఫైల్స్ డిస్పోజ్ చేయాలని అన్నారు. ఏప్రిల్ 2న జరిగే గ్రామ సభ లో కనీసం 200 మంది గ్రామస్థులు పాల్గొనేలా చూడాలని, గత 2 సంవత్సరాల కాలంలో చేపట్టిన పనులు, ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వివరాలు తెలియ జేయాలని అన్నారు. గ్రామంలో రైతు భరోసా, రైతు రుణమాఫీ, నూతన రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి వంటి పథకాల వల్ల ఎంత మంది లబ్ధి జరిగిందో స్పష్టంగా ప్రజలకు తెలియాలని, గ్రామ పంచాయతీకి వచ్చిన ఆర్థిక సంఘం నిధులు వాటిని వినియోగిస్తున్న తీరు వివరించాలని అన్నారు. గ్రామసభ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా చూడాలని అన్నారు. ఏప్రిల్ 16 మండల స్థాయిలో జరిగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నూతనంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ, స్వశక్తి మహిళా సంఘాల బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని, మండల స్థాయి కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే హాజరయ్యే విధంగా ఆహ్వానించాలని అన్నారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి ప్రతి మండలం నుంచి కనీసం 100 ఇందిరమ్మ ఇండ్లు గృహ ప్రవేశాలు జరిగేలా చూడాలని అన్నారు. నరేగా పనులకు సంబంధించి మెటీరియల్ కాంపోనెంట్ 14 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని, క్షేత్రస్థాయిలో పనులు పూర్తి చేసే బిల్లులు ఎవరు ముందు సమర్పిస్తారో వాటిని వెంటనే చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాలలో పన్ను వసూలు పై ప్రత్యేక శ్రద్ధ వహించి పన్ను వసూలు లక్ష్యాలను 100% చేరుకోవాలని అన్నారు. ప్రతి వారం ప్రభుత్వ విద్యాసంస్థలు గురుకులాలను సందర్శిస్తూ అక్కడ భోజన నాణ్యతను చెక్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ నరేందర్ జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డి ఆర్ డి ఓ కాళిందిని, పిడి హౌసింగ్ రాజేశ్వర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు సైన్స్ టాలెంట్ పరీక్షల్లో గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు

**పెద్దపల్లి,మార్చి 25(జనంసాక్షి) :**
యూనిఫైడ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించచన నేషనల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ (2025--26) జనవరి నెలలో నిర్వహించబడగా. ఈ పరీక్షలో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో విశిష్ట ర్యాంకులు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు.ఫస్ట్ క్లాస్‌కు చెందిన టి. అభ్యన్ సాయి రాష్ట్ర స్థాయిలో 27వ ర్యాంక్ సాధించి గోల్డ్ మెడల్ మరియు సర్టిఫికెట్ అందుకున్నారు. అలాగే మనిశ్వర్ సాయి రాష్ట్ర స్థాయిలో 28వ ర్యాంక్ సాధించి గోల్డ్ మెడల్ మరియు సర్టిఫికెట్ పొందారు.అదేవిధంగా జి. ఆద్యశ్రీ, ఏ. సాయి నిహాల్, బి. జశ్వంత్ విద్యార్థులు గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్లు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి జశ్వంత్ మాట్లాడుతూ, ఇటువంటి పరీక్షలు నిర్వహించడం ఎంతో ఆనందకరమని, ఇవి తమలో విజ్ఞానాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ విజయాల సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందించేందుకు ఒలింపియాడ్స్ మరియు నేషనల్ లెవెల్ పరీక్షలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఇటువంటి పరీక్షల ద్వారా విద్యార్థులు విశ్లేషణాత్మకంగా ఆలోచించడం నేర్చుకొని ప్రతిభావంతులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. గోల్డ్ మెడల్స్ విద్యార్థులకు గుర్తింపు మరియు ప్రోత్సాహాన్ని తీసుకువస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ కరెస్పాండెంట్ రజినీ దేవీ , ప్రిన్సిపాల్ విజయ్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించిన కోఆర్డినేటర్ ఉపాధ్యాయురాలు నవ్య కి పాఠశాల యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. విద్యార్థుల ఈ విజయాలతో గాయత్రి విద్యానికేతన్ మరోసారి తన విద్యా ప్రతిభను చాటుకుంది.







## రామగిరి కోట అభివృద్ధిపై ఎంపీ వంశీకృష్ణ గళం

**- పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని పార్లమెంట్‌లో విన్నపం**
**- ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవపై సర్వత్రా హర్షం**

**పెద్దపల్లి,మార్చి 31(జనంసాక్షి) :**
పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధితో పాటు, చారిత్రక నేపథ్యం కలిగిన రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని పార్లమెంట్‌లో గళమెత్తిన ఎంపీ గడ్డం వంశీకృష్ణపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఓదెల మండలం మడక మాజీ ఎంపీటీసీ ఆవుల ముత్తయ్య, కరుణ సేవా సంస్థ వ్యవస్థాపకులు బచ్చల్లి రాజయ్య పాల్గొని ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగిరి కోట కేవలం ఒక కట్టడం మాత్రమే కాదని,అది మన పూర్వీకుల శౌర్యానికి,శిల్పకళా వైభవానికి నిలువుటద్దమని పేర్కొన్నారు.కోట పరిధిలో ఉన్న చారిత్రక ప్రాముఖ్యత కలిగిన నిర్మాణాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ,ఇక్కడ లభించే అరుదైన ఔషధ మొక్కలు ఆయుర్వేద రంగానికి ఎంతో కీలకమని వివరించారు.విశాలమైన ప్రాంగణం,ప్రకృతి అందాలతో అలరారే ఈ ప్రాంతాన్ని పర్యాటక హబ్‌గా మార్చాలని, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మేరా గావ్ –మేరీ ధరోహర్ పథకం కింద రామగిరి కోటను చేర్చి ప్రత్యేక నిధులు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు.గత ఫిబ్రవరి నెలలో కరుణా సేవా సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌ను కలిసి కోట అభివృద్ధిపై వినతిపత్రం సమర్పించిన విషయాన్ని వారు గుర్తు చేస్తూ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలకు అతీతంగా సమన్వయంతో పనిచేసి రామగిరి ఖిల్లాను ప్రపంచ పర్యాటక పటంలో నిలపాలని కోరారు.ఎంపీ వంశీకృష్ణ దీనిపై పార్లమెంట్‌లో మాట్లాడటం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఆశాజనకంగా ఉందని,ఎంపీ చొరవతో రాబోయే రోజుల్లో రామగిరి కోట రూపురేఖలు మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరెడ్డి వీరరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గోసిక రాజేశం తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవతో రాబోయే రోజుల్లో రామగిరి కోట రూపురేఖలు మారుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## "అరైవ్-అలైవ్" ఫేజ్--3లో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

**- పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ బి అనిల్ కుమార్**



**పెద్దపల్లి,మార్చి 25 (జనంసాక్షి) :**
రోడ్డు ప్రమాదాలను తగ్గించడం,ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా నిర్వహిస్తున్న "అరైవ్-అలైవ్" ఫేజ్-3 కార్యక్రమంలో భాగంగాబుధవారం పెద్దపల్లి పట్టణంలోని బస్ స్టాండ్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని,ప్రజలు నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని కోరారు. వాహనదారులు, ఆటో డ్రైవర్లు,బైక్ రైడర్లు మరియు పాదచారులకు రోడ్డు నిబంధనలపై వివరంగా సూచనలు ఇచ్చారు.ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు.అధిక వేగం ప్రమాదకరమని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని,జీబ్రా క్రాసింగ్‌ల వద్ద పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ రాజవర్ధన్, సహదేవ్ సింగ్ ,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ సద్వినియోగం చేసుకోండి

**సుల్తానాబాద్,మార్చి 25(జనంసాక్షి) :**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో సబ్సిడీ ద్వారా అందిస్తున్న సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని ఉచిత విద్యుత్తు వాడుకుంటూ తద్వారా ఉత్పత్తి అయ్యే అదనపు విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యూనిట్ కి ఐదు రూపాయలు ఐదు పైసలు చొప్పున వినియోగదారుడు ఖాతాలో అందిస్తుందని,సబ్సిడీ ద్వారా వినియోగదానికి రూ.78000/- బ్యాంకు ఖాతాలోకి జమ అవుతుంది అని సెవెన్ స్టార్ సోలార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఎండి అఫ్జల్ అన్నారు. బుధవారం, సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన అవగాహన సదస్సులో వాకర్ అసోసియేషన్ సభ్యులకు అవగాహన కల్పించారు.ఇట్టి కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఐల రమేష్,సెక్రెటరీ మంద శ్రీనివాస్,రిటైర్డ్ ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, కందుకూరి పెద్దన్న, అమీర్ శెట్టి తిరుపతి, కందునూరి కుమార్, బూడిద స్వామి, కొలిపాక రవీందర్, సుమన్, రాకేష్, నయీమ్, సందీప్, ఎల్ల రాజు తదితర సీనియర్ వాకర్లు పాల్గొన్నారు. పూర్తి వివరాలకై సంప్రదించండి 9985300054.







## సి ఈ టిలో, విద్యార్థుల ప్రతిభ

**సుల్తానాబాద్,మార్చి 25(జనంసాక్షి) :**
మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు టీజీ సీఈటి--2026 ఫలితాలలో ప్రతిభ కనబరిచి గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించడం పట్ల మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల బాలికలు సుల్తానాబాద్ విద్యార్థి కండె రిత్విక్, శాస్త్రి నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థి మారుపాక శ్రేష్ట నిర్వాణ, ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని చింతల అనన్య లను ప్రత్యేకంగా అభినందించారు. వీరి విజయానికి కృషి చేసిన సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను ప్రశంసించారు.స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు తోట దివాకర్ విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా మంచి అవకాశాలను సాధించగలరని ఈ ఫలితాలు నిరూపిస్తున్నాయని తెలిపారు.ఈ విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య పేర్కొన్నారు.

## పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే



ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. బుధవారం తెలంగాణ అసెంబ్లీలో ఆయన ఇందిరమ్మ ఇండ్ల అంశంపై ప్రసంగించారు. గతంలో 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు, మధ్యతరగతి కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి 10 సంవత్సరాల పాటు ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటి విడతగా ఐదు లక్షల ఇళ్లను మంజూరి చేసిందన్నారు. ఇందులో నాలుగున్నర లక్షల ఇండ్లలో 25 శాతం పూర్తి కాగా, మిగతావి వివిధ దశల్లో ప్రగతి దశలో ఉన్నాయని చెప్పారు. అయితే బేస్మెంట్ పూర్తి చేసుకున్న కొంతమంది లబ్ధిదారులకు సాంకేతిక ఇబ్బందుల వల్ల బిల్లులు చెల్లింపులో ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఎల్3 కేటగిరిలో లబ్ధిదారులకు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లు కేవలం సిమెంటు డ్రా చేసుకున్న వారికి, ఉపాధి కోసం ట్రాక్టర్లు వాడుతున్న వారికి బిల్లులు రావడం లేదన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వీరికి ఆయా నిబంధనలను సవరించి బిల్లులు చెల్లించే విధంగా మినహాయింపు కల్పించాలని ఆయన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### ఖరీదైన వైద్యం చేయించుకోలేక

# నిరుపేద యువకుడు మృతి..

### చందాలు వేసుకోని దహన సంస్కారాలు

### మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని

### గ్రామస్తుల విజ్ఞప్తి



**చిగురుమామిడి మార్చి25 (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన బొజ్జ రాములు(40) అనే యువకుడు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో ఖరీదైన వైద్యం చేయించుకునే పరిస్థితి లేకపోవడంతో బుధవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన బొజ్జ రాములు ఎలాంటి ఆస్తిపాస్తులు లేని నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి.రెక్కలడితే కానీ డొక్కాడని పేద కుటుంబానికి చెందిన రాములుకు గత వారం రోజులుగా విష జ్వరం సోకడంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా రక్త కణాలు తగ్గయని చెప్పడంతో రెండు లక్షల రూపాయలు అప్పు చేసి మరి వైద్యం అందించినప్పటికీ ప్రాణాన్ని కాపాడుకోలేకపోయామని కుటుంబ సభ్యులు రోదిస్తూ తెలిపారు.ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న రాములు మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడింది.గ్రామస్తులు తలా కొంత చందాలు పోగుచేసుకొని రాములు దహన సంస్కారాల నిర్వహించారు.ఇంటి పెద్దదిక్కును కోల్పోయి విషాదంలో ఉన్న కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్, ఉపసర్పంచ్ కాశబోయిన విజయ రాజు,వార్డు సభ్యులు రాకం అంజవ్వ,రాకం అనిల్ కోరారు. మృతుడి కుటుంబానికి రేషన్ కార్డు ఉందని భాదిత కుటుంబానికి ప్రభుత్వం అమలు చేయనున్న కుటుంబ బీమా ను మంజూరు చేసి 5లక్షల రూపాయలు మంజూరు చేసి పేద కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు.మృతుడు రాములకు భార్య బొజ్జ ఐలవ్వ,తల్లి బొజ్జ బుధవ్వా,ఇద్దరు ఆడపిల్లలు ప్రసన్న ,ప్రణవిలు ఉన్నారు.

### పెన్షన్ వ్యాలిడేషన్ చట్టం ఉపసంహారణ గురించి

# తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్ కు వినతి పత్రం

### రిటైర్డ్ ప్రభుత్వ పెన్షనర్ల ఉద్యోగులు

**సైదాపూర్ మార్చి 25( జనం సాక్షి)**

కేంద్ర కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో పెన్షన్ బిల్లును ప్రవేశపెట్టి చట్టం రూపొందించడం జరిగిందని ఈ చట్టం ద్వారా లక్షలాది మంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తుల పెన్షనర్లకు ముప్పు వాటిల్లిందని ఈ చట్టం ద్వారా పెన్షనర్లను రెండు వర్గాలుగా విభజించి 2026 కంటే ముందు రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఎలాంటి వేతన పెంపుదల లేకపోవడం కరువు బత్యం కూడా ఇవ్వకపోవడం కేవలం వారి రిటైర్డ్ అయిన నాడు ఉన్న పెన్షన్ చెల్లించే విధంగా చట్టంలో రూపొందించారని ఇది ఎప్పుడైన కేంద్ర ప్రభుత్వం అమలు చేసే అవకాశం ఉన్నందున పెన్షనర్ల అస్తిత్వానికి ముప్పు వాటిల్లే చట్టం వెంటనే పార్లమెంటులో ఉపసంహరించాలని కోరుతూ దేశవ్యాప్త ఉద్యమంలో భాగంగా సైదాపూర్ మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో ఈనెల 25న మార్చి జిల్లా కేంద్రంలో కలెక్టర్ల ద్వారా రెవెన్యూ డివిజన్ ఆర్డిఓ ద్వారా మండల కేంద్రంలో తాసిల్దార్ ద్వారా భారత ప్రధాన మంత్రికి శ్రీ నరేంద్ర మోడీకి అధికారుల ద్వారా విజ్ఞాన పత్రం అందజేసిన కార్యక్రమంలో సైదాపూర్ మండల ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ దారుల సంఘం అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి కార్యదర్శి కొల్లా మహేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కొత్త సత్యనారాయణరెడ్డి కోశాధికారి గొల్లపల్లి కనకయ్య ప్రచార కార్యదర్శి రావుల ప్రకాష్ రెడ్డి సంయుక్త కార్యదర్శి దాసరి కనకయ్య ఉపాధ్యక్షులు కూకుట్ల రాజమల్లు బద్దిపడగ తిరుపతి రెడ్డి ఆర్గనైజర్ కార్యదర్శి మజ్జిగ డేవిడ్ విజ్ఞాపక పత్రం అందజేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు

## సీసీ కెమెరాల ప్రారంభించిన ఎస్ఐ అనిల్ యాదవ్

**మల్లాపూర్, మర్చి 25(జనంసాక్షి)**



మండలం వెంకట్రావుపేట్ సర్పంచ్ కనుముల వెంకటేష్ మల్లాపూర్ పోలీసు శాఖ పిలుపు మేరకు వివిరావుపేట్ హై స్కూల్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ఎస్సె ముఖ్య అతిథిగా పాల్గొని సీసీ కెమెరాలను ప్రారంభించారు అనంతరం ఎస్సై అనిల్.నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగం: ఎస్సైఅనిల్ మాట్లాడుతూ.. సాంకేతికతను ఉపయోగిస్తూ మెరుగైన సమాజం కోసం పాటుపడాలని నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగం అని సిసి కెమెరాల ద్వారా నేరస్తులను తొందరగా గుర్తించవచ్చని అన్నారు. ఈ సందర్భంగాతెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ సూచనల మేరకు అరైవ్ అలైవ్ ప్రోగ్రాం నిర్వహించి విద్యార్థులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పట్ల, మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో వెంకట్రావు పేట సర్పంచ్ కనుముల వెంకటేష్, వేంపల్లి సర్పంచ్ గుగ్లావత్ రాజేందర్, పాఠశాల చైర్మన్ జారిన, ప్రధాన ఉపాధ్యాయులు దత్తత్రి, కార్యదర్శి వేల్పుల సురేష్ ఉపసర్పంచ్ లు తోట గంగారెడ్డి రోడ్డ హారిక రాజు,మాజీ సర్పంచ్ ఆనంద్ గౌడ్ వార్డ్ సభ్యులు జక్కని మల్లేష్, బాలసాని రాములు, అంకుష్, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి పిల్లలకు ఎగ్ బిర్యానీ

**మంథని, ( జనంసాక్షి ) :**

అంగన్వాడి సెంటర్ లో పిల్లలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులకు పౌష్టిక ఆహార లోపం లేకుండా ఉండాలని ఎగ్ బిర్యానీ ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని మండలం కన్నాల గ్రామంలో అంగన్వాడి పిల్లలకు బుధవారం గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ తన చేతుల మీదుగా ఎగ్ బిర్యానీ వడ్డించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ చిన్నారులు అంగన్వాడి సెంటర్ వచ్చి పౌష్టికారా లోపం లేకుండా ఎగ్ బిర్యానీ తినాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, గ్రామ కార్యదర్శి మధుకర్, అంగన్వాడీ ఆయాలు, చిన్నారులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని పరామర్శించిన పుట్ట మధు



**మంథని, (జనంసాక్షి):**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్ రెడ్డి తల్లి చంద్రకళమ్మ ఇటీవల మరణించగా బుధవారం వారి చిత్రపటానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## బోధన్‌లో శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్ కు వినతి

**బోధన్, మార్చి 25 ( జనంసాక్షి ) :**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో రాబోయే శ్రీరామనవమి మరియు హనుమాన్ జయంతి పండుగలను పురస్కరించుకుని, దేవాలయ ప్రాంతంలో శుభ్రత మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలని బోధన్ మున్సిపాల్ కమిషనర్ జాదవ్ కృష్ణకు బీజేపీ బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రామాలయాలు, హనుమాన్ మందిరాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం, పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం, లైటింగ్, మరియు నీటి వ్యవస్థ, గుడికి వెళ్లే దారిలో మొరం వేయించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పసులోటి గోపికిషన్, మాజీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక బాలరాజు, సీనియర్ నాయకులు గుంత గంగాధర్, హన్మండ్లు చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి మిర్జాపురం అరవింద్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఏనుగంటి గౌతం గౌడ్, నాయకులు దుర్గా ప్రసాద్, చరణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పండుగల సందర్భంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.



# క్రైస్తవంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు సుప్రీంకోర్టు సంచలన తీర్పు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 25 (జనం సాక్షి)** షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి క్రైస్తవ మతంలోకి మారిన తర్వాత కూడా ఎస్సీ హోదాను కొనసాగించలేరని కోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా జస్టిస్ ఎన్.వి. అంజారియాలతో కూడిన బెంచ్ ఈ మేరకు మంగళవారం సంచలన తీర్పునిచ్చింది. హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతాలను అనుసరించే వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని రాజ్యాంగ నిబంధనలు చెబుతున్నాయని ధర్మాసనం గుర్తు చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఒక ఉత్తర్వును సమర్థిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది.క్రైస్తవంలోకి మారినందున ఎస్సీ, ఎస్టీ రక్షణ కావాలని పాస్టర్ పిటిషన్ఈ కేసు చింతడ ఆనంద్ అనే పాస్టర్‌కు సంబంధించింది. తాను క్రైస్తవ మతంలోకి మారి, గత పదేళ్లుగా పాస్టర్‌గా సేవలు అందిస్తున్నప్పటికీ, తనపై జరిగిన దాడి విషయంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద రక్షణ కల్పించాలని ఆయన కోరారు. అయితే, ఆయన బహిరంగంగా క్రైస్తవ మతాన్ని ఆచరిస్తున్నారని, ప్రార్థనలు నిర్వహిస్తున్నారని ఆధారాలతో నిరూపితమైంది. దీంతో, ఆయనపై జరిగిన దాడికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ చట్టం వర్తించదని ఏపీ హైకోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది.

రాజ్యాంగ నిబంధనల వివరణ:

రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ కులాల ఉత్తర్వు ప్రకారం.. హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతం కాకుండా ఇతర మతాలకు మారిన వ్యక్తి షెడ్యూల్డ్ కుల సభ్యునిగా పరిగణించరు. ఒక వ్యక్తి క్రైస్తవ లేదా ఇస్లాం మతంలోకి మారినప్పుడు, సదరు మతాల్లో కుల వివక్ష లేదని భావిస్తారు కాబట్టి, వారు ఎస్సీ హోదాను కోల్పోతారని ధర్మాసనం వివరించింది. కేవలం ఎస్సీ సర్టిఫికేట్ కలిగి ఉన్నంత మాత్రాన, ఆచరణలో వేరే మతాన్ని అనుసరిస్తుంటే ఆ హోదా చెల్లదని కోర్టు తేల్చి చెప్పింది.అట్రాసిటీ చట్టం వర్తింపు ఈ తీర్పు వల్ల కలిగే ప్రధాన ప్రభావం ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై ఉంటుంది. ఒక వ్యక్తి క్రైస్తవ మతంలోకి మారినట్లు నిర్ధారణ అయితే, ఆ వ్యక్తిపై జరిగే దాడులు లేదా అవమానాల విషయంలో అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయడం సాధ్యపడదని కోర్టు స్పష్టం చేసింది. నిందితులు తమపై ఉన్న ఎస్సీ చట్టం కేసులను కొట్టివేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సందర్భంగా కోర్టు ఈ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించింది. మత మార్పిడి చేసుకున్న తర్వాత సదరు వ్యక్తి తిరిగి తన స్వమతంలోకి మారినట్లు ఆధారాలు ఉంటే తప్ప, ఎస్సీ హోదా పునరుద్ధరించకూడదని ధర్మాసనం పేర్కొంది.ఈ తీర్పు దేశవ్యాప్తంగా మత మార్పిడి చేసుకున్న దళితుల రిజర్వేషన్లు, ఇతర చట్టపరమైన రక్షణలపై చర్చకు దారితీసే అవకాశం ఉంది. న్యాయపరంగా ఇది ఒక కీలకమైన మైలురాయిగా నిలవనుంది. మత మార్పిడి చేసుకున్న ఎంతో మందిఇప్పటికీ ఎస్సీ రిజర్వేషన్లు పొందుతున్నారు.

# వరద ముప్పును ఎదుర్కోవడానికి సిద్ధం జిల్లా యంత్రాంగం మాక్ డ్రిల్ విజయవంతం

## ప్రకృతి విపత్తుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై నిర్వహించిన ముందస్తు మాక్ డ్రిల్ ను పరిశీలించిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 25 (జనం సాక్షి)**
ప్రకృతి విపత్తుల సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలు పై నిర్వహించిన ముందస్తు మాక్ డ్రిల్ ను పర్యవేక్షించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్. కామారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువులో బుధవారం ముందస్తు వరద సహాయక చర్యల పై సమగ్ర మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం సమన్వయంతో,జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమం వరద పరిస్థితుల్లో రక్షణ చర్యలు, శాఖల మధ్య సమన్వయం, స్పందన సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా, మాక్ డ్రిల్ లో వరదలో చిక్కుకున్న బాధితులను రక్షించే విధానాలను ప్రదర్శిస్తూ రెస్క్యూ బోట్లు, లైఫ్ జాకెట్లు, తాళ్ల సహాయంతో రక్షణ వంటి పద్ధతులను చూపించారు. మొత్తం 12 శాఖలు అగ్నిమాపక, పోలీస్, వైద్య, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర విభాగాలు చురుకుగా పాల్గొన్నాయి. మొత్తం 187 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తు సమయంలో సమన్వయం, తక్షణ స్పందన, ప్రజల అవగాహన అత్యంత కీలకమని పేర్కొన్నారు.మాక్ డ్రిల్ ద్వారా ప్రజల రక్షణపై అవగాహన ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలను ఎలా సురక్షితంగా రక్షించాలో తెలియజేయడానికి బృందాల ఆధ్వర్యం లో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని మాక్ డ్రిల్ల ద్వారా ప్రజల్లో అప్రమత్తత పెంపొందించడం ముఖ్యమని తెలిపారు. విపత్తు సంభవించినప్పుడు




భయపడకుండా, సరైన చర్యలు తీసుకుంటే ప్రాణ నష్టం తగ్గించవచ్చని ఆయన అన్నారు.

**మాక్ డ్రిల్ ద్వారా కలిగిన అవగాహన:**
ప్రమాద సమయంలో వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలే విధానం
వరదలు, తుఫానుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు
చిక్కుకుపోయిన వారిని రక్షించే పద్ధతులు అత్యవసర సేవలను ఎలా సంప్రదించాలి అనే సమాచారం గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించే విధానం తదితర వాటి పై అవగాహన, ఇటువంటి మాక్ డ్రిల్లు ప్రజలకు ప్రత్యక్ష అనుభవాన్ని అందించి, విపత్తుల సమయంలో సమర్థంగా స్పందించే సామర్థ్యాన్ని పెంచుతాయని పేర్కొన్నారు.ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి, అధికారుల సూచనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలను, ఆస్తులను రక్షించుకోవచ్చని సూచించారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణ రక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఇటువంటి మాక్ డ్రిల్ల ద్వారా ప్రజలకు , అధికారులకు విపత్తు సమయంలో ఎలా స్పందించాలో స్పష్టమైన అవగాహన కలుగుతుందని తెలిపారు.అలాగే బృందాలు వేగవంతంగా స్పందించి ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి, విపత్తుల సమయం లో ఎలా ఎదుర్కోవాలో ముందుగానే అవగాహన కలిగివుండి అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ఈ మాక్ డ్రిల్. లో అదనపు కలెక్టర్ విక్టర్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, డిప్యూటీ కమాండర్ డోల్ సింగ్, ఎన్డీఆర్ బృందం, జిల్లా అగ్నిమాపక అధికారి సుధాకర్, ఆర్డీఓ వీణ , తహసిల్దార్ హిమబిందు వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## హాస్పిటల్ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలి

**మంథని, ( జనంసాక్షి ) :**
పెద్దపల్లి జిల్లా మంథనిలోని ప్రభుత్వ ఆస్పటల్, మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న పేషంట్ కేర్ సెక్యూరిటీ సానిటరీ సిబ్బందికి రావలసిన రెండు నెలల వేతనాలు ఇవ్వాలని బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో హాస్పటల్ సూపరిండెంట్ కి వినతి.. పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్పిటల్ కార్మికులకు రెండు నెలల బకాయి వేతనాలు విడుదల చేసిందని కానీ కాంట్రాక్టర్ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. ఉగాది పండుగ రోజు కార్మిక కుటుంబాలు ఉపవాసం ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు నెల అంతా కష్టపడి పని చేస్తే ఇచ్చే వేతనం కేవలం 7,000 రూపాయలు మాత్రమే నని 7,000 రూపాయలతో కార్మిక కుటుంబాలు ఎలా బ్రతుకుతాయని ప్రశ్నించారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వం విడుదల చేసిన రెండు నెలల బకాయి వేతనాలు కాంట్రాక్టర్ నుండి ఇప్పించి వచ్చే కొత్త టెండర్లలో కార్మికుల వేతనాలు పెంచాలని అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతోపాటు పిఎఫ్ సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏల్పుల సురేష్ కార్మికులు చందు, రమ, స్వరూప, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ సైన్స్ ఫేర్, స్పేస్ ఎగ్జిబిషన్-2026 విజయవంతం

**రామగిరి, ( జనంసాక్షి ) :**
విజ్ఞానం, ఆవిష్కరణలకు అంకితమైన గ్లోబల్ సైన్స్ ఫేర్, స్పేస్ ఎగ్జిబిషన్ 2026 కార్యక్రమాన్ని రామగిరి మండలం పన్నూరు లోని సాయిరాం గార్డెన్స్ నందు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్ నాయకత్వంలో నిర్వహించగా ఎడ్యూ సైన్స్ ఎడ్యుకేషన్ పార్ట్నర్ సహకారంతో ఇస్రో భాగస్వామ్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఒక విశాల విజ్ఞానోత్సవంగా రూపుదిద్దుకుని, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి 3000 మందికి పైగా విద్యార్థులు పాల్గొని సందర్శించారు.డా. ఆర్. శ్రీనివాస్, ఇస్రో శాస్త్రవేత్త (ముఖ్య అతిథి), ఆర్జి 3 జిఎం మధుసూదన్, ఎంఈఓ, కల్వచర్ల సర్పంచ్ శారద-కుమారస్వామి, కరీం ఇమ్రాన్, వ్యవస్థాపకుడు, సీఈఓ, ఇతర పాఠశాలల ప్రతినిధులు, విద్యా ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం అత్యంత సమర్థవంతంగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే మొట్ట మొదటి సారి నిర్వహించడం విశేషం. ఈ ఎగ్జిబిషన్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది "స్పేస్ ఆన్ వీల్స్" బస్, ఇది విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. అంతరిక్ష శాస్త్రం, ఉపగ్రహ నమూనాలు మరియు ఆధునిక విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. విద్యార్థులు ప్రదర్శించిన సృజనాత్మక సైన్స్ ప్రాజెక్టులు వారి ప్రతిభను, ఆలోచనా శక్తిని ప్రతిబింబించాయి. మొత్తం ప్రాంగణం ప్రయోగాత్మక



విద్య, ఆవిష్కరణ మరియు అన్వేషణకు కేంద్రంగా మారింది. ఈ కార్యక్రమాన్ని ఘనవిజయంగా నిలిపినందుకు అందరూ అతిథులకు, అన్ని పాఠశాలలకు వారి విద్యార్థులకు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జనగామ గ్రామ సమస్యల పరిష్కారానికి..

### - మేయర్, కమిషనర్‌లకు వినతి పత్రం.. - కార్పొరేటర్ తోకల శ్యామని-రమేష్..

గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం కార్పొరేషన్ పరిధి జనగామ గ్రామం (6వ డివిజన్) పరిధిలో నెలకొన్న పలు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, ఈరోజు జరిగిన మున్సిపల్ సాధారణ బడ్జెట్ సమావేశం సందర్భంగా గౌరవ మేయర్ మహంకాళి స్వామికి, ఇంచార్జి కమిషనర్ (జెసి) అరుణ శ్రీకి 6వ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామని-రమేష్ వినతి పత్రం సమర్పించారు.?ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు: వినతి పత్రంలోని ప్రధానాంశాలు ?డ్రైనేజీ వ్యవస్థ గ్రామంలోని అన్ని వాడల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం ఉన్న ఓపెన్ డ్రైనేజీలను 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి క్లీన్ చేయించాలి. అలాగే డ్రైనేజీ వ్యవస్థకు లింక్‌గా సెప్టిక్ ట్యాంకులు నిర్మించాలి.?విద్యుత్ అండ్ లైటింగ్ జనగామ కమాన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలి. కొత్త విద్యుత్ స్తంభాలు వేయడంతో పాటు, పాత స్తంభాలకు వైర్ కనెక్షన్లు ఇచ్చి లైట్లు అమర్చాలి.?ఉచిత విద్యుత్ గ్రామంలోని మినరల్ వాటర్ ప్లాంట్, శివాలయం, హనుమాన్, పోచమ్మ, కామాక్షి, పెద్దమ్మ, ఎల్లమ్మ దేవాలయాలు, గ్రంథాలయానికి ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలనీ సూచించారు.?మౌలిక సదుపాయాలు మహిళా సంఘాల కోసం ప్రత్యేకంగా మహిళా సమాఖ్య భవనం నిర్మించాలి.చెరువు కట్ట వెడల్పు చేసి లైట్లు ఏర్పాటు చేయాలనీ,?పోచమ్మ దేవాలయం వద్ద బతుకమ్మ ఘాట్, స్మశాన వాటికలో దినకర్మల కోసం షెడ్డు నిర్మించాలి.కీడా మైదానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి.మూతపడిన ఆర్ఓ (ఆర్ఓ) ప్లాంట్‌ను పునఃప్రారంభించాలి, సర్కార్ బావులను పునరుద్ధరించాలి. ఎల్లమ్మ గుడి, ధోబీ ఘాట్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మన్న, డివిజన్ టిఆర్ఎస్ నాయకులు జనగామ మహేందర్, ఆర్కె నేత, ఆరెల్ల రవితేజ, జనగామ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఆసుపత్రిని ప్రారంభించిన సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్

**పిట్లం మార్చి 25(జనం సాక్షి)**
పిట్లం మండల కేంద్రంలోని యాదగిరి మెడికల్ యజమాని యాదగిరి నూతనంగా ఏర్పాటు చేసిన యాదగిరి హాస్పిటల్ ను స్థానిక సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. దేవుడిని



మనం చూడకుండా మొక్కుతాం, కానీ మన కళ్ళముందే కనిపించే డాక్టర్లే మన దేవుళ్ళు అని తెలిపారు. ప్రజలు ఎటువంటి స్థితిలో ఉన్న వారిని చేరదీసి వారికి పునర్జీవం పోసే వారే డాక్టర్ల ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఒంటరి శపథం రెడ్డి, సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.